RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 19 ఆగస్ట్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:70

## మహారాష్ట్రలో శివాజీ తెలంగాణలో
## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

ఇది బహుజనుల తెలంగాణ. సామాజిక న్యాయం, జీవించడానికి స్వేచ్ఛ ఇందిరమ్మ పాలనలో ఉందని నిరూపించాం.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన స్ఫూర్తిని పంచాలని చాలా కాలంగా గౌడ సోదరులు అడుగుతున్నారు.

ముఖ్యమంత్రి హోదాలో నెక్లెస్ రోడ్డుకు వెళ్లి పరిశీలించాను. అక్కడ జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించాను.

ట్యాంక్ బండ్ పైన ఉన్న పర్యాటక కార్యాలయాన్ని కూల్చివేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించాను.

పర్యాటకులు, సందర్శకులు ట్యాంక్ బండ్ పైకి వచ్చినప్పుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దర్శనం జరిగి, ఆయన స్ఫూర్తి వారిలో నిండాలని కోరుకున్నాను.

బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయన తన కులం, కుటుంబం కోసం మాత్రమే పనిచేయలేదు.

బహుజనులతో కలిసి దండయాత్ర చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగురవేశారు. ఆయన స్ఫూర్తి ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు ఉండాలి.

మహారాష్ట్రలో శివాజీ విగ్రహానికి ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారో, తెలంగాణలో బహుజనులు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అంతే ప్రాధాన్యత ఇస్తారు.

బ్రిటిష్ లైబ్రరీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విశేషాలు ఉన్నాయి. అక్కడి నుంచే మనం ఆయన చరిత్రను తెలుసుకున్నాం.

బహుజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు కాబట్టే ఆయనకు ఆ కీర్తి, గౌరవం దక్కింది. వందల ఏళ్లు గడిచినా ఆయనను తలుచుకుంటున్నామంటే ఆయన పోరాటం ఎంత అద్భుతమైనదో అర్థం చేసుకోవచ్చు.

ఈ అద్భుతమైన విగ్రహాన్ని కాపాడుకునే బాధ్యత గౌడ సోదరులదే. నిత్యం స్ఫూర్తిని నింపేలా జాగ్రత్తగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

విగ్రహం దగ్గర మంచి వెలుగుల ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్నాను.

తెలంగాణ అమరవీరుల స్థూపం స్థాయిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ప్రాధాన్యత ఉంటుంది.

పండుగ సాయన్న పోరాటం, పౌరుషం పాలమూరు జిల్లాలో అందరికీ తెలుసు. అక్టోబర్ 22న పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.

మిగతా 5 లో

## 22ఎకు సంబంధించి
## 24గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు చేశాం

**తప్పును ఒప్పుకొని సరిదిద్దుతున్నాం**
**ధరణి తో చేసిన తప్పులకు సమాధానం చెప్పే ధైర్యం హరీష్‌రావుకు ఉందా?**
**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు**
**సామాన్య ప్రజల హక్కులు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించే బాధ్యత మాది**
**15 రోజుల పాటు రోజువారీగా దరఖాస్తుల పరిశీలన**
**ఏలేటి ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి**
**మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్: ఇది పేదల ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో పేదల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ పేదవాడికి అన్యాయం చేయదని . పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని వారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రిగారు మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు స్పష్టం చేస్తూ సమస్య పరిష్కార ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని 24 గంటల్లోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4 మొత్తం 34 రిజిస్ట్రేషన్లు జరిగాయని మంత్రి గారు వివరించారు.

మిగతా 2 లో

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి**
**ఆశలపై కాదు... అందుబాటులోని జలాల ఆధారంగానే విడుదల నిర్ణయాలు**
**కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు**
**నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు ---**
**ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం**
**సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం**
**అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ**
**--- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మిగతా 2 లో

హైదరాబాద్, ఆగస్టు 18:ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున "తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ" అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణే నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు.

## తెలంగాణ మట్టి బానిసత్వాన్ని భరించదు

**సర్వాయి పాపన్న స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వ పాలన**
**పేద, బలహీన వర్గాలు 'దేహీ' అనకుండా ఆత్మగౌరవంతో**
**బతికేలా సంక్షేమం:**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి సచివాలయం ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ మట్టి బానిసత్వాన్ని భరించదని, అణచివేతను అసలే సహించదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 17వ శతాబ్దంలోనే అణచివేతపై తిరుగుబాటు చేసి, బహుజనులను ఏకం చేసి గోల్కొండ కోటను సాధించిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన బాటలోనే నేటి ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట, ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

సామాన్యులు సైతం కలలు కనే ఉన్నత స్థానాలకు ఎదగొచ్చని నాడే సర్వాయి పాపన్న నిరూపించారని భట్టి విక్రమార్క కొనియాడారు. 'కొడితే గోల్కొండ కోటనే కొట్టాలి' అనే లక్ష్యంతో చిన్న చిన్న కోటలను గెలుచుకుంటూ ముందుకు సాగిన గొప్ప ధీరుడని, ఆయన ఆత్మగౌరవ పోరాటం మనందరికీ నిత్య స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా బహుజనులు, దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, ఇటీవలే నెక్లెస్ రోడ్‌లో సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించుకున్నామని గుర్తుచేశారు.

ఈ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలు ఎవరి దగ్గరా 'దేహీ' అని అడగకుండా, స్వశక్తితో తల ఎత్తుకొని బతికేలా ఆర్థికంగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం తెలిపారు. అందులో భాగంగానే ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, కోటి 6 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేస్తున్నామని, కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ధీమానిచ్చేలా రూ.5 లక్షల పరిహారంతో 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పూలే, సర్వాయి పాపన్న వంటి మహనీయుల ఆలోచనల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నామని, బహుజనుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకుంటూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

**ఇందిరమ్మ ఇళ్లకు రూ.230 కే సిమెంట్ బస్తా**
**పరిశ్రమల సామాజిక బాధ్యతకు మంత్రి పొంగులేటి ప్రశంసలు!**



మిగతా 2లో

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ‌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా (హైదరాబాద్ మినహా) మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశాం. అలాగే క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం చుట్టాం.

ప్రజాబలం

19 ఆగస్ట్ 2026 బుధవారం

# ఐదేళ్లలో దశాబ్దాల అభివృద్ధి

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ప్రధానంగా సప్త ధార గురించి ప్రస్తావించారు. గతాని కంటే భిన్నంగా ఈసారి మోడీ తక్కువ సమయం మాట్లాడినప్పటికీ.. అసలైన విషయాల గురించి ప్రస్తావించారు. గతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకు తీసుకొచ్చారుగతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకు తీసుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా సప్త ధారను ప్రకటించారు. దీని ప్రకారం భారత దేశంలో తయారీ పరిశ్రమ వేగవంతం కానుందిని నరేంద్ర మోడీ ప్రకటించారు. తయారీ రంగం.. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ రంగం.. ఏఐ డీప్ టెక్.. డిఫెన్స్.. కనెక్టివిటీ.. గ్రీన్ బ్లూ ఎకానమీ విస్తరణ.. సాఫ్ట్ పవర్ సెక్టార్ల మీద ప్రధానంగా దృష్టి సారించబోతున్నట్లు ప్రకటించారు. గ్లోబల్ కాంపిటీషన్ తట్టుకునే విధంగా భారతదేశానికి ఈ పాలసీ అత్యంత కీలకమవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.చైనా తయారీ రంగంలో.. అమెరికా ఏఐ డీప్ టెక్ లో.. ఇజ్రాయిల్ డిఫెన్స్ లో.. రష్యా కనెక్టివిటీలో.. యూరప్ దేశాలు గ్రీన్ బ్లూ ఎకానమిలో అద్భుతాలు సాధిస్తున్నాయి. అయితే ఈ రంగాలు మొత్తం భారతదేశంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యధిక జనాభా భారత దేశంలో ఉంది. పైగా యువశక్తి కూడా ఈ దేశానికి ప్రధాన బలం. అందువల్లే ఈ స్థాయిలో భారత్ ఈ రంగాల మీద దృష్టి పెట్టింది.సప్త ధారలో భాగంగా దశాబ్దాలుగా సాధించాలని అభివృద్ధిని దీని ద్వారా కేవలం ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోనే చేసి చూపించవచ్చని నరేంద్ర మోడీ చెబుతున్నారు. ప్రకృతి, తీర ప్రాంతాల వనరుల మీద పెట్టుబడులు పెట్టడం ద్వారా గ్రీన్ బ్లూ ఎకానమీ ని డెవలప్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. సాఫ్ట్ పవర్ లో భాగంగా.. భారతదేశ సంస్కృతిని.. సంప్రదాయాలను.. యోగ.. ఆయుర్వేదం.. యునాని వంటి వైద్య విధాలను విస్తరించి.. భారత బ్రాండ్ మొత్తాన్ని ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. తయారీ రంగం.. వ్యవసాయం.. టెక్నాలజీ.. రోడ్ల అనుసంధానం.. డిఫెన్స్ వంటి రంగాలలో భారీగా ఉపాధి అవకాశాలు.. పెట్టుబడులు పెట్టడం ద్వారా.. ఎక్కువ అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే ఈ రంగాలలో భారతదేశంలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయి. పైగా వీటి ఎగుమతులను ఇతర దేశాలకు పంపించడానికి ఆస్కారం ఉంది. అందువల్లే సప్త ధారలో నరేంద్ర మోడీ ఈ రంగాలను పదే పదే ప్రస్తావించారు. భవిష్యత్తు కాలంలో వీటి ఆధారంగానే ప్రపంచ మనుగడ సాగుతుంది. అందువల్లే వీటి మీద నరేంద్ర మోడీ దృష్టిపెట్టి.. తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.ప్రపంచం మొత్తం ప్రస్తుతం టెక్నాలజీలో దూసుకుపోతోంది. టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెట్టిన దేశాలు పండగ చేసుకుంటున్నాయి. టెక్నాలజీ ముందుకు నడవాలంటే ఖచ్చితంగా సెమీ కండక్టర్లు ఇప్పుడు చాలా అవసరం. సెమీ కండక్టర్లకు సంబంధించి ప్రపంచ అవసరాలను తైవాన్ తీరుస్తోంది. దక్షిణ కొరియాకు కూడా ఇందులో భాగముంది. అయితే ఇప్పుడు సెమీ కండక్టర్ల తయారీలో భారత్ కూడా ప్రగతిని సాధిస్తుంది. వచ్చే రోజుల్లో సొంతంగా వీటిని తయారు చేసుకోవాలని నిర్ణయించుకుంది. అందువల్ల నరేంద్ర మోడీ తన సప్త ధార కార్యక్రమంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారు. ఇక సముద్ర తీర ప్రాంతాలలో పర్యటకానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుంది.మాల్దీవులు వంటి దేశం ఆర్థికంగా ఒకప్పుడు బలంగా ఉందంటే దానికి ప్రధాన కారణం తీర ప్రాంత పర్యాటకమే. మనదేశంలో తీర ప్రాంత రాష్ట్రాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికీ అనుకున్న స్థాయిలో టూరిజం అభివృద్ధి కాలేదు. ఆ ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టి.. టూరిజం డెవలప్ చేస్తే అవకాశాలు పెరుగుతాయి. విదేశీ మారకద్రవ్యం కూడా అధికంగా వస్తుంది. ఈసారి ప్రసంగంలో పాకిస్తాన్ పేరును ప్రధాని మోదీ ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఇక చైనా ప్రస్తావన కూడా తీసుకురాలేదు. మన సరిహద్దు ఉగ్రవాదం, సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడలేదు. కశ్మీర్ అంశం లేకుండా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం 1998 తర్వాత ఇదే అని చెప్పుకోవచ్చు. ఇది యాదృచ్ఛికం కాదు. పొరుగు దేశాలు తమ పరిధిలోనే ఉన్నాయని, దుస్సాహసానికి అవకాశం లేదని పరోక్షంగా ప్రపంచానికి తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌పై ప్రభావం, చైనా వైపు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సరిహద్దు ఉగ్రవాదం గణనీయంగా తగ్గిందని, కశ్మీర్ ప్రశాంతంగా ఉందని మోదీ పరోక్షంగా కశ్మీర్, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రస్తావిచలేదు.ఇక మోదీ ప్రసంగానికి విరుద్ధంగా ఉంది పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగం. పాకిస్తాన్ వైపు నుంచి రా, పీవోకే అల్లర్లు, బలూచిస్తాన్ దాడులు, సింధూ జలాలపై నిందలు భారత్‌పై వేస్తున్నారు. భారత నామస్మరణ లేకుండా పాకిస్తాన్ నేతలు మాట్లాడడం లేదు. భారత్ మాత్రం ఆ దేశం పేరు కూడా ఎత్తకుండా ఉండటం మన నమ్మకానికి నిదర్శనం. ఎదురుపక్షం ఎంత మాట్లాడినా, భారత్ ఆ విషయాలను పట్టించుకోవడం లేదనే సందేశం అగ్నివీర్‌లను ఈ ప్రక్రియలో ఉపయోగించుకునే అవకాశం ఉందని అనుకోవచ్చు. సైన్యంలో శిక్షణ, క్రమశిక్షణ పొంది గ్రామాలకు తిరిగి వచ్చిన వారు సివిల్ డిఫెన్స్‌లో కీలక పాత్ర పోషించగలరు. ఇజ్రాయెల్ తరహాలో సివిలియన్ స్థాయిలో భద్రతా సామర్థ్యం పెంచుకునే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు.రాబోయే ఐదు నుంచి ఏడు ఏళ్లలో గత 50 ఏళ్లలో చేయనంత అభివృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. సైన్యం, ఆయుధాల తయారీపై కూడా ప్రస్తావన ఉంది. అయితే బాహ్య ముప్పుల కంటే అంతర్గత భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇది పరిస్థితులు మారాయని, భారత్ తన శక్తిని అంతర్గతంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసుకోవాలని సూచించే వ్యూహాత్మక మార్పు. పొరుగు దేశాలను పట్టించుకోకుండా ఉండటం అంటే వాటిని పూర్తిగా విస్మరించడం కాదు. వాటి ప్రభావం తగ్గిందని, ఇప్పుడు దృష్టి లోపలికి మళ్లించాలని చెప్పే తీరు. అదే సమయంలో కొత్త రకం ముప్పులకు సిద్ధం కావాలని హెచ్చరిక కూడా.మొత్తంగా చూస్తే, 2026 ఎర్రకోట ప్రసంగం కేవలం వేడుక కాదు. భారత్ ఎదుర్కొంటున్న కొత్త వాస్తవాళ్లను, ప్రాధాన్యాలను ప్రతిబింబించే వ్యూహాత్మక ప్రకటన. మౌనం కూడా ఒక రకమైన భాషే. ఈసారి ఆ భాషే ఎక్కువగా మాట్లాడింది. టెక్నాలజీ.. వ్యవసాయం.. రోడ్ల అనుసంధానం వంటి వాటిల్లో భారీగా పెట్టుబడులు గనుక పెరిగితే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. వాటి ద్వారా ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తే భారీగా విదేశీ మారకద్రవ్యం వస్తుంది. తద్వారా దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడుతుంది.ప్రధాని మోదీ చెప్పినట్లు, ఇప్పటి వరకు దశాబ్దాలు పట్టిన అభివృద్ధిని ఈ సప్తధార వ్యూహం ద్వారా 5 నుంచి 7 సంవత్సరాల్లోనే సాధించవచ్చని అంచనా. ఎందుకంటే ఈ ఏడు రంగాలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నాయి. ఏఐ, డీప్‌టెక్ తయారీ, వ్యవసాయం, డిఫెన్స్‌లో సామర్థ్యం పెంచుతుంది. కనెక్టివిటీ గ్రీన్, బ్లూ ఎకానమీ, ఫుడ్ ప్రాసెసింగ్‌కు మార్కెట్లను తెరుస్తుంది.

# 22ఎకు సంబంధించి 24గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు చేశాం

మొదటి పేజీ తరువాయి

హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతోందని తెలిపారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పొరపాటును పారదర్శకంగా అంగీకరించి . అదే సమయంలో జరిగిన తప్పును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నామని ప్రజలను ఇబ్బందుల్లో వదిలేసే ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు. వివిధ జీవోలు, మెమోల ద్వారా గత ప్రభుత్వాల కాలంలో క్రమబద్ధీకరించబడిన ప్రైవేట్ భూములు, హైకోర్టు మరియు జీహెచ్ఎంసీ/హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు ఆన్‌లైన్ అప్‌లోడింగ్‌లో సాంకేతిక లోపం కారణంగా 22ఏ జాబితాలోకి వచ్చాయని మంత్రి వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించిందని, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని తెలిపారు.

22ఏ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి . జెన్యూన్ ప్రైవేట్ ఆస్తులన్నింటినీ తక్షణమే క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కావాలనే 22ఏలో భూములు పెట్టి, వాటిని తొలగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. "విమర్శలు చేయడం చాలా సులువు.. కానీ బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ విషయంలో పొరపాటు జరిగిందని మేము బహిరంగంగా అంగీకరించాం.. ఆ పొరపాటును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నాం. వారు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ధరణి పేరుతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు, జరిగిన తప్పులకు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? కనీసం క్షమాపణ చెప్పారా?" అని ప్రశ్నించారు.

ఇప్పుడు పేదవాడి సమస్యను రాజకీయంగా వాడుకోవడం మానేయండి. ఇది పేదల ప్రభుత్వం.. పేదల ఆశీస్సులతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం. పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వం. మేం తప్పును ఒప్పుకుని దిద్దుతున్నాం.. మీరు చేసిన తప్పులను ఒప్పుకునే ధైర్యం మీకుందా?" అని ప్రశ్నించారు. అబద్ధాలు, ఆరోపణలు, రాజకీయ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు.

తప్పు జరిగితే దాన్ని అధికారుల మీదకు నెట్టేసి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పొరపాటును అంగీకరించామన్నారు.

పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావుకు ఇప్పటికీ 30 శాతం కమిషన్లు ఎందుకు గుర్తుకొస్తున్నాయో ప్రజలకు తెలుసు. వాళ్లు ఏ పద్ధతిలో పాలన సాగించారో ప్రజలు మరిచిపోలేదు. ఇప్పుడు పేదల సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో కూడా సమాధానం చెప్పాలని మంత్రి అన్నారు.

కాళేశ్వరం విషయంలో జరిగిన పరిణామాలకు హరీశ్ రావు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? ఇప్పుడు నేను మాత్రం నా శాఖలో పొరపాటు జరిగిందని చెప్పి, దానికి పరిష్కారం చూపేందుకు బాధ్యత తీసుకుంటున్నాను. ఇదే తేడా అని మంత్రి స్పష్టం చేశారు.

ఆరోపణలకు ఆధారాలు చూపాలి

బిజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ తాటాకు చప్పుళ్లకు నేను భయపడను. నాపై ఏదైనా ఆరోపణ చేస్తే ఆధారాలతో మాట్లాడాలి. ఆధారం ఉంటే ప్రజల ముందు పెట్టాలి. ఫీనిక్స్, రాఘవ తదితర సంస్థలతో వ్యాపార రంగంలో లావాదేవీలు జరగడం సహజం. వాటిని పట్టుకుని రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. నేను రెండు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నాను. అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. ఒక్కరోజులో వేల కోట్లకు ఎదిగిన వ్యక్తిని కాదు. నా వ్యాపార ప్రస్థానం, నా నేపథ్యం గురించి ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఆరోపణలు చేసేవారు ముందుగా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి హితవు పలికారు.

# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

మొదటి పేజీ తరువాయి

"మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు.

కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు.

అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

మిగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు.

వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.

దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామపల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెలవాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి ప్రణాళికలు జలాశయంలోని వాస్తవ నిల్వలు, వస్తున్న ప్రవాహాలకు అనుగుణంగానే ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్, సింగూరు సహా గోదావరి బేసిన్‌లోని ఇతర ప్రధాన జలాశయాల పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించారు.

సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్‌కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి తవ్వకం కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో ఇంజినీర్లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రత విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనుల వేగాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు.

జలవనరులకు సంబంధించిన అన్ని సాంకేతిక అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం (జఔజ), భారత వాతావరణ శాఖ (×వీణ) తాజా సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కాలం చెల్లిన సమాచారంపై ఆధారపడకుండా నదుల క్రాస్ సెక్షన్లను తాజా పరిస్థితులకు అనుగుణంగా నవీకరించాలని సూచించారు.

పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఏర్పడే అవకాశం ఉన్న ముంపు ప్రభావంపై అధ్యయనం చేస్తున్న ఐఐటీ నిపుణులతో త్వరితగతిన తదుపరి సంప్రదింపులు జరపాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ భూభాగంలో ఎంతమేర వరద ప్రభావం లేదా ముంపు ఏర్పడే అవకాశం ఉందన్న అంశంపై శాస్త్రీయమైన, తిరుగులేని సాంకేతిక ఆధారాలను సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన రక్షణ చర్యలను కేంద్రం నుంచి కోరేందుకు ఈ అధ్యయనం తెలంగాణకు బలమైన ఆధారంగా నిలవాలని పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర జల వివాదాలపై కూడా మంత్రి విస్తృతంగా సమీక్షించారు. ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధి తదితర అంశాలపై ఇంజినీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమన్వయంతో సంక్షిప్తమైనా సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

"నీరు ప్రకృతి ఇచ్చే సంపద మాత్రమే కాదు... ప్రజల భవిష్యత్తుకు ప్రభుత్వం నిర్వహించాల్సిన బాధ్యత. తాగునీటిని కాపాడాలి... రైతు పంటను నిలబెట్టాలి... రేపటి అవసరాన్ని విస్మరించకుండా నేటి అవసరాన్ని తీర్చాలి. అందుకే ఈ సమయంలో ప్రతి టీఎంసీకి లెక్క ఉండాలి... ప్రతి విడుదలకు శాస్త్రీయ కారణం ఉండాలి... ప్రతి నిర్ణయంలో రైతు ప్రయోజనం, ప్రజల తాగునీటి భద్రత ప్రతిబింబించాలి" అన్న దిశలో అధికారులు పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (అడ్మినిస్ట్రేషన్) టి. శ్రీనివాస్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఓ అండ్ ఎం, క్వాలిటీ కంట్రోల్) ఆర్. మధుసూదన్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

మొదటి పేజీ తరువాయిదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎంతటి ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణ పురోగతికి అనుగుణంగా విడతల వారీగా ప్రతి సోమవారం పారదర్శకంగా నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి వర్గం సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పేదవాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయమందిస్తే ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలను కూడా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. మంత్రిగారి విజ్ఞప్తి మేరకు ఒక్కో బస్తాను 230 రూపాయిలకు ఇవ్వడానికి యాజమాన్యాలు అంగీకరించాయి. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పరిశ్రమల యాజమాన్యాలతోపాటు హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం...

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఘనంగా నివాళు లర్పించారు,ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణం లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు,గౌడ సంఘం నాయకులు నిర్మలా జగ్గారెడ్డిని శాలువాతో సత్కరించారు,ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు,అణగారిన వర్గాల హక్కుల






కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు,సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవం,సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు,పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను, పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ , మున్సిప ల్ చైర్మెన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కూన సంతోష్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## 1956 రోజులకు చేరిన అన్నదాన కార్యక్రమం







**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, ఆగస్టు 18:** మై వేములవాడ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న నిరంతర అన్నదాన కార్యక్రమం 1956 రోజులకు చేరుకుంది. మంగళవారం టిటిడి ధర్మశాల వద్ద పేదలు, అన్నార్తులకు అన్నదానం చేయడంతో పాటు పండ్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.ఆయాచితుల రాంప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు, కోడళ్లు జితేందర్‌రావు--అమల, వెంకటేశ్వరరావు--ఆమని దంపతులు అన్నదానానికి సహకరించారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో పేదలకు అన్నదానం చేయాలనుకునే దాతలు 9246939388 నంబర్‌కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కోరారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, ఆయాచితుల జితేందర్, విష్ణు, శ్రీనివాసరావు, ముంజ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## టి వై జె ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :టి వై జె ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహారావు, తనయుడు పి వి ప్రభాకర్ రావు 72 జన్మదినాన్ని పురస్కరించుకొని టి వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా తనుగుల జితేందర్రావు,ఆదేశాల మేరకు టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మెహబూబ్,ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్లనరేష్, మాట్లాడుతూ పి వి ప్రభాకర్ రావు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నోజరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో పేదలకు మరెన్నో సేవలుచేయాలనికోరుతూ,సంగారెడ్డి,టి వై జె ఎఫ్ జిల్లా కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో టి వై జె ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా, సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్, జాయింట్ సెక్రటరీ జెల్లా భాగయ్య, ఆందోల్ కన్సెన్సీ ఉపాధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు..




## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొన సాగించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు వ్యతిరేకంగా హైదర్ నగర్‌లో బీఆర్ఎస్ నిరసన




**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 18** టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా హైదర్ నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణలో పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలనేడిమాండ్‌తో వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీనాయకులు,మహిళలు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు హైదర్ నగర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించేలా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.పేద కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం అన్యాయం, పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.అలాగే ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ,ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాం పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి -- ప్రభుత్వ భూములను కాపాడాలి అనే డిమాండ్‌తో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్కా శ్రీనివాస్,వెంకటసుబ్బరాజు,ఖలీమ్ సంజీవ రెడ్డి, శివరావు, ఖదీర్, ఎం డి జమీర్ పప్పు ,మహిళలు మాధవి, శృతి, ఇందిర కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## హైదర్నగర్ కు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వచ్చిందోచ్.ఈ విషయమై హర్షం వ్యక్తం చేస్తున్న షేక్ హబీబ్ బాయ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 18** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరి ధిలోని హైదర్ నగర్ జాతీయ రహ దారి పక్కన పవర్ బ్రిడ్జ్ కోసం మన అతిథిగా విచ్చేస్తున్నాడని(గ్రామంలోని పార్టీలక తీతంగా ఆహ్వానించిన షేక్ హబీబ్ మాటను జవదాటకుండా ఎన్నో ఏళ్లు
గా ఈ విషయమై ఎదురు చూస్తున్న స్థానికుల కల నెరవేర్చ డానికి స్థానిక శాసనసభ్యులు,పి ఎసీ చైర్మన్ గాంధీతో పాటు మాజీ కార్పొరేటర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవలసిందే నని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో హైదర్ నగర్ లో ఫుడ్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల గత 15 సంవత్సరాలుగా అనేకమంది రోడ్డు దాటే సమయంలో వాహనదారుల వేగం తగ్గించుకోకపోవడం అత్యవసర సమయంలో రోడ్డు దాటేవారు సైతం ఎలాగైనా ఈ టైం లోనే రోడ్డు దాటితే నేను సమయానికి డ్యూటీకి వెళ్తాను అన్నలతో అటు నుంచి ఇటు నుంచి అటు వెళ్లే టానిక ప్రజలతో పాటు అనేక గ్రామాల నుండి వలస వచ్చినటువంటి వారు ఇప్పటికీ 10 నుండి 20 మంది లోపు మృతి చెంది ఉంటారని క్షతగా త్రుల సంఖ్య ఈ ప్రాంత వాసులు ఈ ప్రాంత వాసులు అనేకసార్లు ఎమ్మెల్యే గారికి మొరపెట్టుకున్న సందర్భంలో కోకొల్లలు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హబీబ్ బాయ్ స్థానిక గ్రామస్తులైన వారందరినీ స్పాట్ స్థలానికి ఆహ్వానించి స్థానిక ఎమ్మెల్యే ముందు కొన్ని ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఫ్రూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ దశ పనులను ఇతర ప్రాంతంలో మంజూరైనప్పటి కి మన హైదర్నగర్ రెయిన్బో ఆస్పత్రి వద్ద నెలకొల్పేందుకు పీఏసీ చైర్మన్ తన మాటను అంగీకరించి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఆదే శాలు ఇచ్చి సత్వరంగా పనులను పూర్తి చేసేలా చూడాలని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో మియాపూర్ డి ఈ శ్రీదేవి, ఆల్విన్ కాల్ నీ డిఇ కార్తీక్ తో పాటు నాయకులు షేక్ షరీఫ్ బాయ్ అబ్దుల్ హమీద్ భాయ్,అశోక్ యాదవ్, పసియోద్దీన్,మహేష్ గౌడ్,యాదుల్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లో కొత్త గా వన్వేలు.. వాహనదారుల అయోమయం

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన వన్వే నిబంధనలతో వాహనదారులు అయోమయం, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గందరగోళంలో కొత్త మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం, ఆఫీసులు, ఇళ్లకు చేరుకోవడానికి ఉద్యోగులకు అదనంగా సమయం పడుతోంది. సాధారణంగా వెళ్లే దారులు మూసివేయడంతో గల్లీ రోడ్లలోకి వాహనాలు మళ్లుతున్నాయి. దీంతో చిన్నచిన్న రహదారుల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయి.వన్వే నిబంధనల కారణంగా తమ ప్రయాణ దూరం పెరిగిందని వాహనదారులు చెబుతున్నారు. దీంతో పెట్రోల్, డీజిల్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు సైతం మారిన మార్గాల కారణంగా ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు రెండేళ్లపాటు కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి, వాహనదారులకు ఇబ్బందులు తగ్గించాలని కోరుతున్నారు.

# గ్రేస్ సొసైటీ సర్వీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ.





ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాబలం:గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దమునగాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పలకలను పంపిణీ చేశారు.

విద్యార్థుల సంక్షేమం కోసం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రశంసించారు. విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల మరియమ్మ, కోఆప్షన్ సభ్యులు అంజయ్య, హెచ్ఎం రావిలాల ఇందిరా, గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు నల్లారి నరసింహారావు, ఆళ్ల కిషోర్, సతీష్, ఉపాధ్యాయులు స్వప్న, పుల్లారావు, సీఆర్‌పీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

### పెద్దలింగాపూర్ లో పీ హెచ్ సీ తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఇల్లంతకుంట, ఆగస్టు – 18,( ప్రజాబలం ప్రతినిధి )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పసుల రవళి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో అని లబ్ధిదారును అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.





సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా ఫార్మసీ, మేల్, ఫిమేల్ వార్డులు పరిశీలించారు. ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ.. రోగులకు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు.పరిశీలనలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలి.

### సత్తుపల్లిలో బీఆర్ఎస్ పోరుబాట..

### మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 18: కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.




ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. రూ.50 వేలతో ప్రారంభమైన ఆర్థిక సాయాన్ని అనంతరం రూ.1,00,116కు పెంచి నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించారని గుర్తుచేశారు.

ప్రస్తుతం లబ్ధిదారులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపరమైన అంశాలు ఉంటే వాటిని పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని సండ్ర గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన పలు హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

రైతులకు భరోసాగా ఉన్న రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ప్రీమియాన్ని సకాలంలో చెల్లించాలని కోరారు. పేదలు, రైతులు, మహిళలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సాయం అందించాలని సండ్ర డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో విజృంభిస్తున్న విష జ్వరాలు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 18. మంగపేటములుగు జిల్లా ఏజెన్సీ మండలాలైన వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం మంగపేట ఏటూరు నాగారం మండల కేంద్రాలలో కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచి ఉండడంతో దోమలు పెరిగి విష జ్వరాలకు దారితీస్తున్నాయి దీనితో ప్రతి ఇంటిలో ఒక్కరు జ్వరంతో మంచం పట్టి ఉన్నారు మండల అధికారులు సీజన్ వ్యాధులపై చర్యలు తీసుకోవడంతో విష జ్వరాలు సోకి ప్రవేటు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరె రోగులు రోజు రోజుకి పెరిగిపోతున్నారు ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న సమయంలో కాలువలు నీటి గుంటల లో నీరు నిలిచి ఉండడంతో దోమలు పెరిగి విష జ్వరాలకు దారితీస్తున్నాయి గ్రామపంచాయతీ కార్యదర్శులు పట్టింపు లేకపోవడంతో జరపీడుతలు పెరిగిపోతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పట్టించుకోని ఏజెన్సీ ప్రాంతాలలో దోమల మందు పిచికారి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పల్లె ప్రాంతాలలో వైద్యులు నిరంతరం పరీక్షలు చేసే విధంగా వైద్యులను అందుబాటులో ఉండే విధంగా ఆరు మండలాల ప్రజలు కోరుకుంటున్నారు

# కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను కొనసాగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### తల్లాడ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన..

### మహిళలు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం.

పేదల హక్కులను కాలరాస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు.

కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ నిధులు





ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాబలం:పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే మహత్తర సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 17 లక్షల మంది పేదింటి ఆడబిడ్డలకు రూ.1,00,116 చొప్పున ఆర్థిక సహాయం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

అటువంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాప్యం చేయడం, అర్హులైన లబ్ధిదారులకు నిధులు సకాలంలో అందకపోవడం పట్ల బీఆర్ఎస్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తోంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే శ్రీ సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు పేదల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ తల్లాడలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.

అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకి సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు.

హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందనే కారణంతో పేదల సంక్షేమాన్ని నిలిపివేయడం సమర్థనీయం కాదు. కేసుకు సంబంధించి ప్రభుత్వం తక్షణమే కౌంటర్ దాఖలు చేసి, న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన పేదలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి.

కేసీఆర్ ప్రారంభించిన పథకాలు.. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పథకాలు.

వెంటనే విడుదల చేయాలి!

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి!

పేదింటి ఆడబిడ్డలకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ తల్లాడ మండలలి అధ్యక్షులు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి,తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు , మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, తల్లాడ మాజీ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల , తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు,,ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,తల్లాడ టౌన్ అధ్యక్షులు జీవిఆర్ , జోనల్ లు చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి , దిరిశాల దాసురావు కుర్నవల్లి బి ఆర్ ఎస్ నాయకులు అయిలూరి శివారెడ్డి, ఇంజం కృష్ణార్జున రావు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, గొల్లగూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడూరు వీరకృష్ణ సర్పంచ్ కోడూరు ఉమాదేవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కుమారుడికి పెళ్లి ఇష్టం లేదా.. సోషల్ మీడియాలో వైరల్!

విజయవాడ, ఆగస్టు 18 వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబంపై సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కుటుంబ వ్యవహారం కాస్త రచ్చకు దారితీసింది. ఆ కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు కేసు నమోదు కూడా చేశారు. ఒకవైపు ఈ కేసు విచారణ కొనసాగుతుండగా.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తిగత వ్యవహారం సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. ఆ కుటుంబ సభ్యుల మధ్య జరిగిన సంభాషణకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడికి ఇష్టం లేని పెళ్లి చేశారని వెలుగు చూస్తోంది ఆ వీడియోలో. ఏకంగా జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదన్నట్లు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అనవసరంగా తనను ఒత్తిడి చేసి పెళ్లి చేయించారని ఆయన మాట్లాడుతున్న అంశాలకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది.మొన్న మధ్యన మాజీమంత్రి జోగి రమేష్ కుటుంబం పై ఆయన కోడలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తన అత్తవారు ఇంట తనకు మానసికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. తీవ్రంగా హింసిస్తున్నారని.. గృహ హింసకు పాల్పడ్డారని.. ఒకటి రెండుసార్లు హత్య ప్రయత్నం చేశారని ఆమె ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే జోగి రమేష్ మాజీ మంత్రి కావడం.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కావడం తీవ్ర చర్చకు దారితీసింది. పైగా ఆమె తెలంగాణకు చెందిన యువతి కావడంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది ఈ ఘటన. అయితే దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించారు జోగి రమేష్ కుటుంబ సభ్యులు. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారాలతోనే బాధితురాలు బయటకు వచ్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కేవలం జోగి రమేష్ కుటుంబ సభ్యులు మాత్రమే కాదు సమీప బంధువులు 11 మంది తనపై వేధింపులకు గురి చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తాజాగా ఈ ఘటనకు సంబంధించి నిందితుల్లో ఒకడైన జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని.. కుటుంబ సభ్యుల బలవంతంగా ఈ పెళ్లికి ఒప్పించారని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైన తర్వాత జోగి రమేష్ కోడలి కుటుంబ సభ్యులకు జరిగిన చర్చలు బయటకు వచ్చాయి. అసలు తనకు ఈ వివాహం ఇష్టం లేదని.. అర్ధరాత్రి దాటిన తర్వాత వేకువ జాము వరకు తనకు వైట్ వాష్ చేశారని.. బలవంతంగా ఒప్పించారంటూ జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తండ్రి పై తిరగబడుతున్న వీడియోలకు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు బయటకు వచ్చాయి.. అయితే ఆ కుటుంబంలో అంతర్గతంగా జరిగిన చర్చలు బయటకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే సొంత కుటుంబ సభ్యులే ఈ వీడియో లీక్ చేశారని అర్థం అవుతోంది. కాగా ఈ సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# మహారాష్ట్రలో శివాజీ తెలంగాణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి





మొదటి పేజీ తరువాయి

ఈ ప్రభుత్వం నాది కాదు. సామాజిక న్యాయం, సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం. ఈ ప్రభుత్వం అందరిది.

బాలా గౌడ్, మల్లికార్జున్ గౌడ్ లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఎదిగారు.

మహేష్ గౌడ్ గాంధీభవన్‌లో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు నేను, భట్టి విక్రమార్క రాష్ట్రం అంతా పాదయాత్ర చేశాం.

పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ముఖ్యమంత్రిగా నేను మళ్లీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తాం. మళ్లీ అధికారాన్ని తీసుకువస్తాం. గౌడన్నలు నూటికి నూరు శాతం సహకరించాలి.

గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. అర్హులైన నేత, గీత కార్మికులు ఎంతమంది ఉన్నా అందరికీ పింఛన్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాను.

ప్రభుత్వ పొలాల్లో ఈత, తాటి చెట్లు నాటేలా చూస్తాం. కాలువ గట్లపైన కూడా ఈత, తాటి చెట్లు నాటాలి.

నల్గొండ జిల్లాలో గౌడలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

పదేళ్లు పరిపాలించిన వాళ్లు తమ దగ్గర ఉన్న అక్రమ సంపాదనతో మీడియా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారు.

బర్రెలు, గొర్రెలు పెంచుకోండి, చెప్పులు కుట్టుకోండి, చేపలు పట్టుకోండి అని గత ప్రభుత్వం చెప్పింది.

మనం బర్రెలు, గొర్రెలు పెంచుకుంటుంటే వాళ్ల పిల్లలు రాజ్యాలు ఏలుతారని ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెప్పారు.

తరతరాలుగా అందివచ్చిన కులవృత్తి ఇది. దీనితోనే పిల్లలను చదివించుకున్నారు.

ఆ వర్గాల పిల్లలు చదివి వైద్యులు, న్యాయవాదులు, ఐఏఎస్‌లుగా మారి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆనాడు నేను చెప్పాను.

పిల్లల తలరాతలను మనం మార్చవచ్చు. ఈనాడు చైతన్యం వచ్చింది.

చదువుకోవడం వల్ల మధు యాష్కీ గౌడ్ అమెరికా వెళ్లారు. రాజకీయాల్లోకి వచ్చి ఎంపీ అయ్యారు.

కులవృత్తిని కొనసాగించండి, గౌరవించండి. కానీ పిల్లలను మాత్రం చదివించండి.

విద్యార్థుల కోసం ఎన్ని కోట్లైనా కేటాయిస్తాం. నాణ్యమైన విద్యతో పాటు భోజనం కూడా ఇస్తాం.

గతంలో సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టలేదు. మా ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. నాణ్యమైన అల్పాహారం అందిస్తున్నాం. పాలు, రాగిజావ పిల్లలకు ఇస్తున్నాం.

మన పిల్లలు రాజ్యాలు ఏలాలంటే చదువు ఒక్కటే పరిష్కారం. కష్టమైనా, నష్టమైనా పిల్లలను బడికి పంపించాలి. వాళ్లను చదివించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.

ఏటీసీల్లో చేరేవాళ్లకు నెలకు రెండు వేల రూపాయల ఉపకార వేతనం ఇస్తున్నాం.

గౌడ సోదరులకు యాభై వేల కాటమయ్య కిట్లను పంపిణీ చేశాం.

ప్రమాదవశాత్తు గౌడ సోదరులు చనిపోతే ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నాం.

ఈ ప్రభుత్వం మనది అని చెప్పండి. రెండోసారి 117 సీట్లు గెలుస్తున్నాం.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కొడుకు కేటీఆర్‌ను కార్యనిర్వాహక అధ్యక్షుడిని చేశారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మహేష్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని చేశాం.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు, కేటీఆర్ ముఖ్యమంత్రులయ్యారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పొన్నం, వాకిటి, సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారు.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే సంతోష్ రావును రాజ్యసభకు పంపారు.

నేను ముఖ్యమంత్రి అయితే అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపాను. వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపాను.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఓడిపోయిన వినోద్ రావును ప్రణాళికా సంఘం ఛైర్మన్ చేశారు.

నేను కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేశాను.

కేసీఆర్ సీఎం అయితే తన బిడ్డను ఎంపీ, ఎమ్మెల్సీ చేశాడు..

నేను వీరనారి చాకలి ఐలమ్మ మనుమరాలిని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాను.

కేసీఆర్‌ది కుటుంబ న్యాయం, నాది సామాజిక న్యాయం.

కేసీఆర్‌ది దొరల న్యాయం, మాది సామాజిక న్యాయం.

చెట్టుకు, పుట్టకు, రాయి, రప్పకు మొక్కుతున్నారు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని.

వందల ఎకరాల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు.

మేం గ్రామ గ్రామాన ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం.

కేసీఆర్ పదేళ్లలో కడితే ఇరవై లక్షల ఇళ్లు నిర్మాణం అయ్యేవి. కానీ ఆయనకు పేదోడి ఇంటిపై ఆలోచన లేదు.

దిశ సరిగా లేకపోతే దశ సరిగా ఉండదు. ఈ ప్రభుత్వం మీది. ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి.

ప్రగతి భవన్, సచివాలయానికి ఎవరినీ రానివ్వలేదు. అందెశ్రీ పాటకు విముక్తి కల్పించాం. గద్దర్ పేరును శాశ్వతంగా నిలిపాం.

బీసీ కులగణన చేశాం. ఎస్సీ వర్గీకరణ చేశాం. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నాం.

ఎనిమిది లక్షల పదకొండు వేల కోట్ల అప్పు మాకు ముప్పుగా మారింది. ఏడాదికి డెబ్బై ఐదు వేల కోట్ల వడ్డీని కేసీఆర్ అప్పులకు కడుతున్నాం.

ముప్పై ఆరు వేల కోట్ల రూపాయల రైతు భరోసా ఇచ్చాం.

తొంభై ఐదు వేల కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం.

అరవై వేల కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలను మహిళా సంఘాలకు ఇచ్చాం.

యంగ్ ఇండియా సమగ్ర పాఠశాలలను ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా క్రీడా విశ్వవిద్యాలయం, క్రీడా అకాడమీని ప్రారంభించుకున్నాం.

మేం చేసినవన్నీ చెబితే వాళ్లు ఇంట్లో నుంచి బయటకు రారు. చెబుతున్న అబద్ధాలను నమ్మడం లేదని కర్ణాటక, తమిళనాడుకు వెళ్లి అఘోరా రావు చేతబడి పూజలు చేయించి వచ్చాడు.

కరువు రావాలని, రైతులు నష్టపోవాలని చేతబడి పూజలు చేస్తున్నారు. అధికారం కోసం ఇంతకు దిగజారుతారా?

చేతబడి చేసేవాళ్లను చెట్లకు కట్టేసి కొట్టాలి.

ఏది ఉన్నా మాట్లాడుకుని ముందుకు వెళ్దాం.

ఈ ప్రభుత్వం మనది.

# గతంలో చెప్పినట్లు రేవంత్ రెడ్డి కాదు రేవంత్ గౌడ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



బహుజనుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు

నానుడిని ఉద్దేశించి... పుడితే రాజే పుట్టాలి లేదా గౌడ పుట్టాలి

రేవంత్ గౌడ్ గా బహుజనులకు అండగా ఉండాలి

గౌడ్ లు తలుచుకుంటే మరో ఐదు సార్లు ప్రభుత్వం ఏర్పడుతుంది

సర్దార్ సర్వాయి పాపన్న నిరుపేద కుటుంబంలో పుట్టి గోల్కొండ కోటను జయించారు

మహనీయుల విగ్రహాలు రేవంత్ గౌడ్ కృషి వల్ల వచ్చాయి

గతంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం స్థలం సీఎం రేవంత్ చూపించారు

నేడు అక్కడే విగ్రహం ఆవిష్కరించుకున్నాం

సరదాగా.. కల్లు రుచి చూడాలని సీఎం రేవంత్ గారికి విజ్ఞప్తి

కల్లు గీత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

కల్లు గీత కార్మికులను ప్రోత్సహించాలని సీఎం రేవంత్ కి విజ్ఞప్తి

## అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని బంధువులఆందోళన

హైదరాబాద్అత్తాపూర్ పిస్ పరిధిలోని జాయ్ హాస్పిటల్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జ్వరం అని హాస్పిటల్లో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమేకారణమంటూ మృతురాలి ధువులుఆసుపత్రి ముందు భారీగా చేరుకునిఆందోళనకు దిగారు. స్థానికంగా ఉండే శ్రీలత (28) అనే మహిళకు నిన్న జ్వరం రాగా కుటుంబ సభ్యులు ఆమెను అత్తాపూర్,సమీపలోనిజాయ్,హాస్పిటల్లోచేర్పించారు. నిన్నటి నుంచిచికిత్స అందిస్తున్నామని చెప్పిన ఆసుపత్రి యాజమాన్యం, రాత్రి సమయానికి పరిస్థితి విషమంగా ఉందంటూ ఐసీయూ (ఎఅఐ)కి తరలించారు. ఆ తర్వాత శ్రీలత మృతి చెందినట్లు ప్రకటించడంతో బంధువులు షాక్కు గురయ్యారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపంచారు.

# లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి హరీష్ రావు



మేడ్చల్ లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తక్షణమే నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దరఖాస్తులు లేకుండా ఎట్లైతే నిషేధిత జాబితాలో చేర్చారో అట్లనే తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేసారు. మంగళవారం నాడు మల్కాజ్గిరి జిల్లా వాజ్ పేయి నగర్ హనుమాన్ టెంపుల్ గ్రౌండ్ లో జరిగి లో 22ం నిషేధిత భూముల బాధితుల సభలో అయన పాల్గోన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలకు ఎందుకు శిక్ష? 2008లో యూఎల్సీ రద్దయిన తర్వాత, మళ్లీ ఇప్పుడు ఈ భూములను రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారు? ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 7,500 జీవోలతో, మేడ్చల్ జిల్లాలో 6,000 జీవోలతో లక్షలాది ఆస్తులను అడ్డగోలుగా నిషేధిత జాబితాలో చేర్చారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు తన చేతిలోకి రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అధికారులను ఆదేశించి రాత్రికి రాత్రే ఈ ఆస్తులను బ్లాక్ చేయించారని అన్నారు.

ఈ నిర్ణయంతో లక్షలాది అపార్ట్మెంట్లు, ఇళ్లు, ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను ఆగం చేసింది. దొంగతనం చేసిన దొంగ దొరికిపోయాక.. సారీ చెబితే చేసిన నేరం మాఫీ అయిపోతుందా? తప్పుకు శిక్ష పడాల్నా వద్దా? ఈరోజు నువ్వు చేసిన ఉద్దేశపూర్వక తప్పుకు లక్షల మంది ప్రజలు ఆగమయ్యారు. నిషేధిత జాబితా నుంచి ఆస్తులను తొలగించాలంటే 30 శాతం కమిషన్ అడుగుతున్నారట.. ఇది ముమ్మాటికీ 30 పర్సెంట్ కమిషన్ గవర్నమెంట్.పైగా ఆస్తులను 22ం నుంచి తీయాలంటే, ల్యాండ్ డెవలప్మెంట్ కూడా తమకే అప్పజెప్పాలని బ్లాక్ మెయిల్ చేస్తూ కండిషన్లు పెడుతున్నారని అన్నారు.

అసలు నిషేధిత జాబితాలో భూములను పెట్టాలని చెప్పింది ఎవరు? దీనికి బాధ్యులు ఎవరు? తక్షణమే తేల్చాలి. ప్రజల ఈ కష్టానికి కారణమైన మంత్రులు.. అధికారుల పేరు చెప్పి తప్పించుకుంటామంటే మేము చూస్తూ ఊరుకోం. కుక్క తోకను ఆడిస్తదా లేక తోక కుక్కను ఆడిస్తదా? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబితేనే అధికారులు భూములను నిషేధిత జాబితాలో పెట్టారు తప్ప వాళ్లంతట వాళ్లు చేయలేదు.లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తక్షణమే నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దరఖాస్తులు లేకుండా ఎట్లైతే నిషేధిత జాబితాలో చేర్చారో అట్లనే తొలగించాలని అన్నారు.

# తిరుమలలో ఘనంగా గరుడ పంచమి



గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. శ్రీవారి వాహనాల్లో గరుడుడు అగ్రగణ్యుడు. ప్రతి ఏటా శుక్ల పక్షం ఐదో రోజున గరుడ పంచమిని ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నూతన దంపతులు వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని, మహిళలు తమ సంతానం గరుడునిలా బలశాలిగా ఉండాలని పూజలు చేస్తారు.

# నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం




నరసరావుపేటవినుకొండ రోడ్డులోని ఎన్ఎస్బీ డెకార్స్ లో షాట్ సర్క్యూట్ కారణంగా భారీగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పరిసరాల్లో కలకలం రేగింది నాలుగు కార్లు . అగ్నికి ఆహుతైయాయి. ప్రక్కనే ఉన్న ఓ బిర్యానీ సెంటర్ కు సైతం మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు. ప్రమాదంలో జరిగిన నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు




హైదరాబాద్ సామాజిక న్యాయం పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆమె, మంత్రివర్గంలో బీసీలు, మహిళలు, ఎస్సీ/ఎస్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని దుయ్యబట్టారు. 56 శాతం ఉన్న బీసీలకు కేవలం ముగ్గురికే, మహిళలకు ఇద్దరికే మంత్రి పదవులు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 6న 'సామాజిక న్యాయ సంకల్ప సభ' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మేము సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పెట్టిన తర్వాతే ముఖ్యమంత్రి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. మా సభ తర్వాత కచ్చితంగా సామాజిక తెలంగాణ గురించి మాట్లాడే అనివార్యత వస్తుందని చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది. 31 నెలలుగా మాట్లాడని ముఖ్యమంత్రి మా ఒత్తిడి కారణంగా సామాజిక న్యాయం అనే మాట మాట్లాడుతున్నారు. మేము తీసుకొచ్చిన అనివార్యత కారణంగానే అధికారంలో ఉన్న పార్టీ దిగివచ్చి సామాజిక న్యాయం అంటోంది. కానీ ముఖ్యమంత్రి సామాజిక అన్యాయం అనాల్సింది పోయి సామాజిక న్యాయం అన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే ఆయన చేసేదే సామాజిక అన్యాయం. కానీ సామాజిక న్యాయం అంటాడని అన్నారు.

నిజంగా సామాజిక న్యాయంపై చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో 16 మంది ఉంటే ముగ్గురు మాత్రమే బీసీలు ఉంటారా? ఏడుగురు మాత్రమే బీసీలు ఉన్నారు. అందరికీ మంత్రి పదవులు సాధ్యమా అంటే ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు కదా? వాళ్లలో మీకు ఎవరు కూడా అర్హత ఉన్నవాళ్లలాగ కనిపించలేదా? ఇద్దరు ఆడబిడ్డలకు మంత్రి పదవులు ఇచ్చామని చెబుతున్నారు. అది 33 శాతం అవుతుందా? తెలంగాణ ఉద్యమకారురాలు విజయశాంతి ని ఎమ్మెల్సీ చేసి సైలెంట్ చేశారు. ఆమెకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అందుకే ఈ ముఖ్యమంత్రి సామాజిక న్యాయం అంటే మనం నమ్మవద్దు. మేక వన్నె పులి మాదిరిగా ఆయన సామాజిక న్యాయం అంటున్నాడని అన్నారు.

ఇటీవల అడ్వయిజరీ పదవులు వీహెచ్ కి, శశిధర్ రెడ్డి కి ఇచ్చారు. కానీ వీహెచ్ కి చాలా తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు? కాంగ్రెస్ లో ఎప్పటి నుంచో ఉండి మేము చిన్ననాటి నుంచి కూడా రాజీవ్ గాంధీ జయంతి నిర్వహిస్తున్న వ్యక్తి వీహెచ్. ఆయనకు తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు. శశిధర్ రెడ్డికి మాత్రం రెండున్నర లక్షల జీతం ఇచ్చారు. ఎందుకు వారిద్దరిలో అంత వత్యాసం? దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఆర్టీఐ కమిషనర్లు ఇస్తే వారిలో ఒక్క బీసీ కూడా లేదు. పైగా ఆర్టీఐ కమిషనర్ భార్యను చిత్రపురి కాలనీ సొసైటీలో మెంబర్ ను చేశారు. చిత్రపురి కాలనీ వాళ్లకు న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఊదరగొట్టారు. 52 జడ్జిమెంట్లు ఉన్నా సరే వారికి న్యాయం చేయటం లేదు. సంబంధం లేని వాళ్లకు సొసైటీలో పదవులు ఇచ్చారు. ఎటు పక్క చూసిన సరే అగ్రకులాలకు చెందిన వారికే పదవులు ఇస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి మాట్లాడేది సామాజిక న్యాయం, కానీ చేసేది అటవీక న్యాయం. అడవిలో బలమైన జంతువుదే రాజ్యం. మనం అలా ఉండకూడదని సొసైటీగా ఉండాలని అనుకున్నాం. మాటల్లో కాకుండా చేతల్లో సామాజిక న్యాయం అనేది చేసి చూపాలి. గత రెండేళ్లలో 5 లక్షల 96 వేల కోట్ల బడ్జెట్ పెడితే బీసీల కోసం ఖర్చు చేసింది 5 వేల 5 వందల కోట్లే. అంటే ఒక్క శాతం మాత్రమే బీసీల కోసం ఖర్చు చేశారంటే ఎంత అన్యాయం. బీసీల జనాభా ఎంత? మీరు ఖర్చు చేసింది ఎంత? మహిళలపై కూడా మీకు గౌరవం లేదు. గాంధీ భవన్ లో ఎంతమంది మహిళలు పదవుల కోసం ధర్నా చేశారు? ప్రియాంక గాంధీ పోటీ చేస్తే మీరంతా వెళ్లి గెలిపించుకుంటారు. కానీ మీనాక్షి నటరాజన్ ను మాత్రం ఈ ముఖ్యమంత్రే కుట్ర చేసి ఓడిస్తాడు. ఇదేనా మీరు చెప్పే సామాజిక న్యాయం, మాటల్లో కాదు చేతల్లో ఉండాలి. యాదగిరి గుట్టలో డిప్యూటీ సీఎం గారిని కింద కూర్చోబెట్టి అవమానించారు. ఎంపీ వంశీ కి కనీసం పుష్కరాల ఇన్విటేషన్ కూడా ఇవ్వలేదు. బీసీ బిడ్డలు మంత్రి వాకిటి, కొండా సురేఖలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘోరంగా అవమానించారు. పొంగులేటి కన్నా సీనియర్ అయిన కొండా సురేఖను అవమానించలేదా? లంబాడాలు మినిస్టర్ గా లేని ఏకైక కేబినెట్ మీదేనని ఆరోపించారు.

## కరీంనగర్ లో గణేష్ మండపాలన్నింటికీ ఉచిత కరెంట్:

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలన్నింటికీ ఉచితంగా కరెంట్ ను అందించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకు అయ్యే కరెంట్ బిల్లులన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లిస్తుందని ప్రకటించారు. భక్తియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏటా దాదాపు 2 వేల గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ మండపాలకు వినియోగిస్తున్న కరెంట్ ఛార్జీలను మొత్తం బండి సంజయ్ కుమార్ తన సొంత డబ్బులు వెచ్చించి చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో గణేశ్ మండపాల కరెంట్ బిల్లులన్నీ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్ లోని శ్రీరాంనగర్ కాలనీలో కోటి రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ. తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో 5 వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పు నిధులు ఇచ్చానని, రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు.మరోవైపు తనను నమ్మి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 100 రోజుల్లోనే రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ పేరుతో రూ.940 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేసినట్లు వివరించారు. వరంగల్ కు సైతం స్మార్ట్ సిటీ నిధులొచ్చినప్పటికీ అక్కడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తనపై నమ్మకం ఉంచిన కరీంనగర్ ను అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో తెలుగు రాష్ట్రాల్లోనే అగ్రభాగాన ఉంచేందుకు శాయాశక్తుల క్రుషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్ ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు:

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. × రిజర్వేషన్ల శాతం: బీసీలకు పట్టణ స్థానిక సంస్థల్లో 33.50 శాతం, పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాలని నిర్ణయించారు. × కమిషన్ నివేదికపై చర్చ: బీసీ రిజర్వేషన్ల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక అమలు, న్యాయపరమైన అంశాలు మరియు ప్రత్యామ్నాయాలపై లోతుగా సమీక్షించారు. × ప్రత్యక్ష ఎన్నికల ప్రతిపాదన: పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్పంచ్ ఉప్పల సోమన్నకు ప్రభుత్వ విప్

## డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నివాళులు

డోర్నకల్ మరిపెడ మండలం వెంకంపాడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామ సర్పంచ్ ఉప్పల సోమన్న పార్థివ దేహానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోమన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సర్పంచ్ ఉప్పల సోమన్న మృతి గ్రామానికి, ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ అధ్యక్షులు రవి నాయక్ గారు, మరిపెడ సర్పంచులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి గారు, గౌతమ్ గారు, బద్రు నాయక్ గారు, మాజీ మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ గారు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మానవత శాంతి ర్యాలీ

చిట్వేలి మానవత ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలనే ధ్యేయంతో 2004 పశ్చిమగోదావరి జిల్లా జగ్గారెడ్డిగూడెంలో108 మంది సభ్యులతో వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాలలో, 145 మండలాలలో విస్తరించి మానవత సేవా కార్యక్రమాలను అత్యంత పవిత్రంగా నిర్వహిస్తున్నది.

కుల మతాలకు అతీతంగా అందరూ మమేకమై శాంతి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనే తలంపుతో, మానవత వారోత్సవాల్లో భాగంగా మానవత చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో చిట్వేలి పి ఎమ్ శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు పర్యవేక్షణలో పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చిట్వేలి బస్టాండ్ నందు గల ఎన్టీఆర్ విగ్రహం వరకు ఉన్నత పాఠశాల విద్యార్థులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి, ప్రపంచ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ డైరెక్టర్ తురక రంగారెడ్డి, తిరుమల విశ్వనాథం, కన్వీనర్ కరీంబాయి గారి సాయిరాం, చైర్మన్ వీరాంజనేయులు, కో చైర్మన్ కుంభగిరి మునిరావు, సలహా సంఘం సభ్యులు కావేరి చంద్ర, జనార్దన్ రావు (జానీ), పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్ఐ వెంగయ్య, కానిస్టేబుల్ విజయ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆందోళన




రంగారెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో షాదీ ముబారక్ పథకంపై రాజకీయ దుమారం రేగింది. షాదీ ముబారక్ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.శేరిలింగంపల్లి, పాపిరెడ్డి నగర్, మాదాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఆందోళనల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్రూం ఇళ్లు, వృద్ధాప్య, ఒంటరి మహిళల పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆరోపించారు.షాదీ ముబారక్ పథకంపై కోర్టు స్టే రావడం వెనుక ప్రభుత్వ కుట్ర ఉందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

## గుడిబండలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

## దోమలు, కలుపు మొక్కల నివారణకు మందుల పిచికారీ

కోదాడ మండలం గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గుడిబండ గ్రామంలో మంగళవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. డ్రైనేజీ కాలువల్లో విపరీతంగా పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించేందుకు కలుపు నివారణ మందును, అలాగే దోమల నిర్మూలన కోసం దోమల నివారణ మందును పంచాయతీ సిబ్బందితో పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా, దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జైసింహారెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, రోజా, అనిత, దారా అఖిల, సుహాసిని, సక్రూ మరియు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## భారత్లోకి జర్మన్ డోనర్ కబాబ్

## -దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్ల ఏర్పాటే లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రీమియం క్విక్ సర్వీస్ రెస్టారెంట్ బ్రాండ్ జర్మన్ డోనర్ కబాబ్ భారత్లోకి అధికారికంగా ప్రవేశించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఫిల్మ్ నగర్ లో దేశంలోనే తొలి ఔట్లెట్ను ప్రారంభించింది. భారత్లో మాస్టర్ ఫ్రాంచైజీ భాగస్వామిగా జీబీసీ ఇండియా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన కార్యకలాపాలను దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. దీర్ఘకాలంలో భారత్లో 450కి పైగా రెస్టారెంట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ఔట్లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది. భారత్లో కేవలం రెస్టారెంట్ చైన్ ను ఏర్పాటు చేయడం కాకుండా డోనర్ ఫుడ్ కేటగిరీని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని జర్మన్ డోనర్ కబాబ్ ఇండియా సీఈఓ విక్రాంత్ తోమర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డోనర్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించనున్నట్లు చెప్పారు. హైదరాబాద్లో తొలి ఔట్లెట్ అనంతరం మొహాలి, చండీగడ్తో పాటు ఇతర టియర్-1, టియర్-2 నగరాల్లో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. రుచి, తాజాదనం, నాణ్యతతో పాటు ప్రోటీన్ ఆధారిత ఆహార ఎంపికలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. భారత్లో యువతను ఆకట్టుకునేలా సంగీతం, ఫ్యాషన్, క్రీడలు, ఫిట్నెస్, వినోదంతో బ్రాండ్ను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ప్రముఖ సంగీత కళాకారుడు, నటుడు, దర్శకుడు పర్మిష్ వర్మను సాంస్కృతిక భాగస్వామిగా నియమించుకున్నట్లు వెల్లడించింది.

## శ్రీసిటీలో దొంగల హల్‌చల్‌కు చెక్.. చోరీ యత్నం భగ్నం




శ్రీసిటీ, ఆగస్టు 18: శ్రీసిటీలో చోరీకి పాల్పడేందుకు ప్రయత్నించిన దుండగుల యత్నాన్ని భద్రతా సిబ్బంది, పోలీసులు సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఆగస్టు 17వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో కోల్మన్ కంపెనీ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

గస్తీలో ఉన్న శ్రీసిటీ భద్రతా సిబ్బందికి కంపెనీ వద్ద అనుమానాస్పద కదలికలు కనిపించడంతో వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న శ్రీసిటీ పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ ప్రియాంక పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. పోలీసుల రాకను గమనించిన నిందితులు స్విఫ్ట్ డిజైర్ కారులో పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, శ్రీసిటీ గస్తీ బృందం కారును వెంబడించింది. కడూరు క్రాస్ సమీపంలో కారును వదిలేసి నిందితులు పరారయ్యారు. పోలీసులు కారును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

శ్రీసిటీ డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. చోరీ యత్నంపై కేసు దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను గుర్తించి త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడు

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట ప్రజాబలం ప్రతనిధి:సిద్దిపేట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ఎన్సాన్ పల్లి వెళ్ళే మార్గం వద్దగల చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఒక ప్రతీక.నాటి



కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను కావాలని ప్రజాస్వామ్యక స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారీ సయ్యద్ రఫీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గౌడ సంఘ నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మిల్ట్రీ క్యాంటీన్ నుంచి కొనుగోలు..

### ఎక్కువ ధరలకు అమ్మకాలు..

### 22 స్కాచ్ మద్యం బాటిల్ల స్వాధీనం..

శక్తి నగర్ ఆర్కే పురం కాప్రా ప్రాంతంలో డిఫరెన్స్ కు సంబంధించిన రాధా కురుష సామల్ అనే వ్యక్తి ఖరీదైన స్కాచ్ బాటిల్లను అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎన్ఫోర్స్మెంట్ సిఐ కోటమ్మ సిబ్బంది కలిసి రాధా కురుశ్యామల్ ఇంట్లో తనిఖీలు నిర్వహించి ఖరీదైన 22 స్కాచ్ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమధ్య బాటిల్ లను మిల్ట్రీ క్యాంటీన్ నుంచి తీసుకువచ్చి ఒక బాటిల్ పై రూ.500 నుంచి రూ.1000 అదనంగా తీసుకుంటూ అమ్మకాలు జరుపుతున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ విచారణలో వెల్లడయింది. నిందితుడిని మద్యం బాటిల్లను కాప్రా ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు మల్కాజిగిరి ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్ రావు తెలిపారు.



## నగరంలో అత్యాధునిక డెర్మ క్లినిక్

అత్యాధునిక పద్ధతిలో డెర్మటాలజీ చికిత్సలు అందించే ఆసుపత్రి ని నగరంలో అందుబాటులోకి తెస్తున్నట్లు వీకే కొరియన్ డెర్మ వ్యవస్థాపకులు కార్తీక్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రణయ్ రెడ్డి తో కలిసి వివరాలు వెల్లడించారు. కొరియన్ సాంకేతిక పరిజ్ఞానంతో తమ వద్ద వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బుదవారం జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కొరియన్ దేశంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన వైద్యుల బృందం చికిత్సలు అందిస్తారని తెలిపారు.

## హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న డిజైన్ డెమోక్రసీ 2026




భారతదేశంలో ప్రముఖ డిజైన్ ఫెస్టివల్‌గా గుర్తింపు పొందిన డిజైన్ డెమోక్రసీ నాలుగో ఎడిషన్‌కు సిద్ధమైంది బంజారాహిల్స్ లోని రెడిసన్ బ్లూ హోటల్లో వెల్లడించారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ వేడుక జరగనుంది అన్నారు.200కు పైగా డిజైన్ బ్రాండ్లు, 150 మందికి పైగా ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, కళాకారులు, నిపుణులు పాల్గొననున్నారు. 30 వేల మందికి పైగా సందర్శకులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్, ఫర్నిచర్, ఆర్ట్, టెక్స్‌టైల్స్, హస్తకళలకు సంబంధించిన ప్రదర్శనలు, ఇన్‌స్టాలేషన్లు, ప్యానెల్ చర్చలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. డిజైన్ భవిష్యత్తుపై డీడీ టాక్స్, డీడీ ఫోకస్ కార్యక్రమాలతో పాటు 'ది గౌర్మెట్ జోన్'ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.భారతీయ డిజైన్, సృజనాత్మకత, సంప్రదాయం, ఆధునికతను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా డిజైన్ డెమోక్రసీ 2026 నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన...



కొలిమిగుండ్ల ఆగస్టు 18 నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇవాళ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. నూతన పెన్షన్ల కొరకు కొత్తగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి. షెడ్యూల్ కులాలకు పరిశ్రమలను నిర్మించుకోవడానికి సబ్సిడీ రుణాలను ప్రభుత్వం వెంటనే కేటాయించాలి. మాదిగలకు 20 లక్షల బీమా పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ రాజకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, కోటేష్, పూలరాజు, సుబ్బమ్మ, రాధమ్మ, బాల ఓబులేష్, బాల కంబయ్య, రామాంజనేయులు, శంకర్, చిన్న వీరయ్య, వెంకటన్న, రామంజి, పెద్దయ్య ఇంకా తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



డోర్నకల్, డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన సూచించారు.విద్యార్థులు మొక్కల ప్రాముఖ్యతను తెలుసుకొని, తమ ఇళ్ల వద్ద, పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రైతు భూమికి భరోసా ఇవ్వని రెవెన్యూ యంత్రాంగం.

### 2009 వరదల అనంతరం పునరావాసం కోసం భూసేకరణ.

### తప్పులతడకగా పరిహార జాబితా..

### రైతుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ

### కోర్టు ఆదేశాలున్నా భూమిలో కొలతలు ఎలా వేశారు?

### అధికారుల తీరుపై రైతు ఆవేదన

, సి.బెలగల్, ఆగస్టు 18: అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఓ రైతు తన భూమి హక్కుల కోసం ఏళ్ల తరబడి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు భూసేకరణకు సంబంధించిన రికార్డులు, పరిహారం చెల్లింపులు, పట్టాదారు పాసుపుస్తకంలో నమోదైన వివరాలు ఉండగా.. మరోవైపు పరిహార జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, తదనంతరం కొందరు వ్యక్తులు చేస్తున్న ఒత్తిళ్లతో రైతు కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బాధిత రైతు వాపోతున్నారు. కోర్టును ఆశ్రయించి భూమిపై హక్కుకు సంబంధించి ఆదేశాలు పొందినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. సి.బెలగల్ మండల పరిధిలోని తిమ్మం దొడ్డి గ్రామం 2009 సంవత్సరంలో వచ్చిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలో అనేక ఇళ్లు దెబ్బతినడంతో అప్పటి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కొందరు రైతుల నుంచి సుమారు 17.50 ఎకరాల భూమిని భూసేకరణ ద్వారా తీసుకుని, ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో పునరావాస గృహాల నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. అనంతరం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఇళ్లను కేటాయించినట్లు సమాచారం.ఈ భూసేకరణలో భాగంగా గొల్ల వీరభద్రుడు,




గొల్ల పెద్ద రాముడు కుటుంబాలకు వారసత్వంగా వచ్చిన భూమిలోని సర్వే నంబర్లు 131, 167లకు సంబంధించిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పరిహారం చెల్లించినట్లు బాధిత రైతు చెబుతున్నారు. అంతేకాకుండా అప్పటి కర్నూలు ఆర్డీవో సమక్షంలో రైతు వద్ద ఉన్న పట్టాదారు పాసుపుస్తకంలో సంబంధిత సర్వే నంబర్లపై రౌండప్ చేసి, ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్నట్లు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.2026 జూలై 28న రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 168/1లో కొలతలు వేసేందుకు వచ్చినట్లు రైతు ఆరోపిస్తున్నారు. తనకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూమిలో కొలతలు వేశారని ఆయన చెబుతున్నారు.కోర్టులో వివాదం కొనసాగుతున్న భూమిపై సంబంధిత పక్షాలకు సమాచారం ఇవ్వకుండా అధికారులు కొలతలు వేయడం ఏ మేరకు నిబంధనలకు అనుగుణమో అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు. కోర్టు ఆదేశాలు ( స్టే)అమల్లో ఉన్న సమయంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన చర్యలపై సమగ్ర విచారణ జరపాలని బాధిత రైతు కోరుతున్నారు.రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలిభూసేకరణ సమయంలో తయారైన రికార్డులు, పరిహారం చెల్లింపుల వివరాలు, పట్టాదారు పాసుపుస్తకంలో నమోదైన అంశాలు, రెవెన్యూ అధికారులు గతంలో ఇచ్చిన స్టేట్మెంట్లు, కోర్టు ఆదేశాలు తదితర అన్ని ఆధారాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని వెలుగులోకి తేవాలని రైతు కోరుతున్నారు.తన కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని కాపాడటంతో పాటు, భూసేకరణలో పరిహారం అందని భూమికి న్యాయం చేయాలని, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను సరిచేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.కోర్టు ఆదేశాలు, రెవెన్యూ రికార్డులు, భూసేకరణ వివరాలు, పరిహారం చెల్లింపులపై ఉన్న ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎద్దులదొడ్డి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దులదొడ్డి గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు ఎల్నినో ప్రభావం గురించి రైతులకు తెలియజేశారు.పొలాలలో పంటలు బెట్టను తట్టుకోవాలంటే పంటల పైన పొటాషియం నైట్రేట్ స్ప్రే చేసుకోవాలని వారు రైతులకు సూచించారు.అలాగే ఇంకా ఎవరైనా ఇన్సూరెన్స్ కట్టని యెడల మీసేవ యందు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని తెలియజేశారు.ఇన్సూరెన్స్ కట్టిన ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకుని రైతు సేవ కేంద్రంకు వెళ్లి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కేవైసీ పూర్తి చేయని ఎడల ఇన్సూరెన్స్ వర్తించవని వారు రైతులకు సూచించారు.మన మండలంలో మొత్తం 69 వేల ఎకరాలు పంట సాగు అవుతుందని,అందులో 35 వేల ఎకరాల పంట నమోదు జరిగిందని, రైతు సేవ కేంద్రాల యందు యూరియా పుష్కలంగా లభిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ,వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నుండి విలువైన ఉత్పత్తులు

## (హెచ్.ప్రతాప్)

ఒక నగరం ప్రతిరోజూ ఉత్పత్తి చేసే టన్నుల కొద్దీ వ్యర్థాలను మనం సాధారణంగా సమస్యగా చూస్తాం. కానీ అదే వ్యర్థాల్లో దాగి ఉన్న ప్లాస్టిక్, కార్బన్, రసాయనాలు, నీరు, ఇతర పదార్థాలను తిరిగి వెలికితీసి ఉపయోగకరమైన ముడి పదార్థాలుగా మార్చగలిగితే? "వ్యర్థాన్ని ఎలా తొలగించాలి?" అనే ప్రశ్నకు బదులుగా "వ్యర్థం నుంచి ఏ విలువను సృష్టించవచ్చు?" అనే ఆలోచనకు హైదరాబాద్ ఒక కొత్త దిశను చూపించబోతోంది.

ఈ దిశలో కీలకమైన అడుగుగా హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్--ఐఐసీటీ), పర్యావరణ నిర్వహణ సంస్థ రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్ (రీ ఎస్ఎల్) మధ్య ఆగస్టు 17, 2026న అంబ్రెల్లా మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఓయూ) కుదిరింది. శాస్త్రీయ పరిశోధనను పరిశ్రమ స్థాయి పరిష్కారాలతో అనుసంధానించి, వేస్ట్--టు--వాల్యూ సాంకేతికతలను అభివృద్ధి చేయడం, పరీక్షించడం, విస్తరించడం, వాణిజ్యీకరించడం ఈ భాగస్వామ్యంలోని ప్రధాన లక్ష్యం.

ఈ ఒప్పందం ప్రత్యేకత ఏమిటంటే ఇది కేవలం ప్రయోగశాల పరిశోధనతో ఆగిపోదు. ఒక సాంకేతిక ఆలోచనను పరిశోధన నుంచి పైలట్ స్థాయికి, అక్కడి నుంచి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, చివరకు వాణిజ్య స్థాయికి తీసుకెళ్లే సమగ్ర విధానాన్ని ఇది సూచిస్తోంది. సీఎస్ఐఆర్--ఐఐసీటీకి ఉన్న రసాయన పరిశోధన నైపుణ్యం, రీ సస్టెయినబిలిటీకి ఉన్న వ్యర్థ నిర్వహణ, రిసోర్స్ రికవరీ అనుభవం కలవడం ఈ ప్రయత్నానికి ప్రధాన బలంగా నిలవొచ్చు.

ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల అధునాతన రీసైక్లింగ్ కీలక రంగంగా మారే అవకాశం ఉంది. సాధారణంగా రీసైకిల్ చేయడం కష్టమైన మిశ్రమ లేదా తక్కువ నాణ్యత గల ప్లాస్టిక్‌ను రసాయన ప్రక్రియల ద్వారా తిరిగి ఉపయోగించగల పదార్థాలుగా మార్చగలిగితే, ల్యాండ్‌ఫిల్‌లపై ఒత్తిడి తగ్గడంతో పాటు కొత్త ముడి పదార్థాలపై ఆధారపడటమూ తగ్గుతుంది.

అంతేకాదు, పారిశ్రామిక వ్యర్థాలు, వ్యర్థజలాలు, సేంద్రీయ వ్యర్థాలు వంటి ఇతర వ్యర్థ ప్రవాహాల్లోని కార్బన్, రసాయనాలు, నీరు, ఖనిజాలు వంటి వనరులను తిరిగి పొందడం కూడా ఈ సహకారానికి విస్తృత అవకాశాలను అందిస్తుంది. కార్బన్ క్యాప్చర్, డీకార్బనైజేషన్, బయో ఆధారిత రసాయనాలు, సుస్థిర పదార్థాల అభివృద్ధి వంటి రంగాలు కూడా దీర్ఘకాలంలో ప్రాధాన్యం పొందవచ్చు.

హైదరాబాద్ వంటి వేగంగా విస్తరిస్తున్న నగరానికి ఇది మరింత ప్రాధాన్యమైన అంశం. వ్యర్థాల పరిమాణం పెరుగుతున్న కొద్దీ వాటిని సేకరించడం, రవాణా చేయడం, నిల్వ చేయడం మాత్రమే పరిష్కారం కాదు. వ్యర్థం ఉత్పత్తి అయిన చోటే దాని విలువను గుర్తించి, తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం భవిష్యత్ పట్టణ నిర్వహణకు అవసరమైన మార్పు.

అయితే ఈ ఆలోచన విజయవంతం కావాలంటే సాంకేతికతతో పాటు వ్యర్థాలను మూలంలోనే వేరు చేయడం, నిరంతర ముడి పదార్థాల సరఫరా, రీసైకిల్ ఉత్పత్తులకు మార్కెట్, ఆర్థికంగా సాధ్యమైన ప్రక్రియలు, నాణ్యత ప్రమాణాలు కూడా అవసరం. ప్రజలు, స్థానిక సంస్థలు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేసినప్పుడే ఫలితం పెద్దదవుతుంది.

అందుకే ఈ ఎంఓయూను ఒక సాధారణ సంస్థాగత ఒప్పందంగా చూడటం కంటే, "తీసుకో--ఉపయోగించు--విసర్జించు" అనే సరళ ఆర్థిక విధానం నుంచి "తిరిగి పొందు--పునర్వినియోగించు--విలువ సృష్టించు" అనే వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వైపు అడుగుగా చూడాలి. హైదరాబాద్‌లో పుట్టే ఈ ఆలోచన సాంకేతికంగా విజయవంతమై, వాణిజ్యపరంగా సాధ్యమైతే, తెలంగాణతో పాటు దేశంలోని ఇతర నగరాలకు కూడా అనుసరించగల ఒక కొత్త వేస్ట్--టు--వాల్యూ నమూనాగా ఎదిగే అవకాశం ఉంది.

# తెలంగాణలో మళ్లీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వం పక్కమన్నె సుధాకర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తెలంగాణలో మళ్లీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వం పక్క అని కొశెట్టిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మన్నె సుధాకర్ తెలిపారు గ్రామాల్లో ప్రజలు సారే కావాలని మళ్లీ సర్కారు రావాలని ప్రజల గుండెల్లో కొలువైన ఇష్టమైన కెసిఆర్ ని తలంచుకుంటున్న రైతన్నలు రైతుల కష్టాలు చెప్పలేనంత బాధాకరంగా ఉన్నాయని యూరియా గురించి బాధలు రైతు లగోడికి రైతుబంధు ఇబ్బందులు కరెంటు నిరంతరం సమస్యలు చాలా మహిళా సోదరులు గ్యాస్ సబ్సిడీ పడట్లేదని మహాలక్ష్మి మాయమైపోయిందని ఇలా ప్రజలు మళ్లీ సారీ రావాలని సర్కారే వస్తాదని గ్రామాల్లో ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు ప్రజలకు వెన్నంటే ఉండి ప్రజా సమస్యలు సాధ్యమైనంత వరకు మా వంతు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని బి ఆర్ ఎస్ నాయకులు కలిసి కట్టుగా గ్రామ సమస్యలుమంచి చెడు విషయాల్లో మా వంతు కృషి చేస్తున్నామని రైతు సమన్వయ అధ్యక్షులు నాయబ్ గౌడ్, సీనియర్ నాయకులు వీరేశం గౌడ్,సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మన్నె సుధాకర్ తెలిపారు

# బద్ది పోచమ్మ సన్నిధిలో భక్తుల సందడి

## బోనాలతో తరలివచ్చిన మహిళా భక్తులు.. భారీగా మొక్కుల సమర్పణ



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, ఆగస్టు 18:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని బోనాలు, ఓడిబియ్యం, చీర--సారెతో పాటు వివిధ మొక్కులను సమర్పించారు. ఉదయం నుంచి 11:30 గంటల వరకు ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా 1,003 బోనం టికెట్లు, 1,241 బెల్లం శాఖ మొక్కులు, 28 పట్నం వేయుట సేవలు నమోదైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేములవాడకు వచ్చే భక్తులు ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే భక్తులు అమ్మవారికి తమ మొక్కులను సమర్పించడం విశేషం.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి ఆలయ అధికారులకు తగిన సూచనలు చేయడంతో, అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరం..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు18 ప్రజాబలం:** ఖమ్మం నగరంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్తంభాద్రి హాస్పిటల్‌లో విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ ఈ వైద్య శిబిరంలో పాల్గొని రిటైర్డ్ పోలీసు అధికారులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ నాయకత్వం వహించారు.

వైద్య పరీక్షల్లో రిటైర్డ్ ఎస్ఐ సి. హెచ్. రంగారావుకు గుండె పనితీరులో సమస్యలు ఉన్నట్లు, గుండెలో బ్లాకులు ఉన్నట్లు గుర్తించిన డాక్టర్ హర్ష తేజ వెంటనే తగిన వైద్య చికిత్స తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా డాక్టర్ హర్ష తేజ మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా వయస్సు పెరిగిన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పలువురు విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.

# నానో యూరియా వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని..

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాబలం:** నానో యూరియా వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని వైరా మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ వారు పత్తి పంట లో నానో యూరియా, నానో డి ఏ పి వాడకం పై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలోముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దానసరి పుల్లయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ ప్రవేశించినప్పటి నుండి రకరకాల ఆవిష్కరణలు జరుగుతున్నాయని.. అందులో భాగంగానే అద్భుతమైన ఆవిష్కరణ ఈ నానో యూరియా.. డి ఏ పి దీనివల్ల రైతులకు చాలా మేలు జరుగుతుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా మొక్కలలో పచ్చదనం, చురుకైన పెరుగుదల, పంట అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు.

ఆకులపై మాత్రమే పిచికారీ చేయాలి. నానో యూరియా స్ప్రే చేస్తే: మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి మొదటి దశలో అవసరమైన నైట్రోజన్ అందుతుంది నానో యూరియాను స్ప్రే చేసిన తర్వాత ఇది ఆకులలోకి చొచ్చుకుపోయి మొక్క కణాల్లో నిల్వ ఉంటుందిఅవసరమైనప్పుడు నైట్రోజన్‌ను విడుదల చేస్తుంది 15--20 రోజులు వరకూ నత్రజనిని అందిస్తుంది నానో యూరియా వాడితే పంట దిగుబడి సగటుగా పెరుగుతుంది.

సాధారణ యూరియా వాడే ఏ పంటకైనా నానో యూరియా వాడవచ్చు. నానో ద్రవ డిఏపిలో నైట్రోజన్ మరియు ఫాస్పరస్ సమంగా అందుతాయి.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి వెంపటి కీర్తి, ఇఫుకో ఫీల్డ్ ఆఫీసర్ నాగార్జున, యం డి ఓ మహిదర్ రెడ్డి , రైతులు సైదులు,నగేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కేంద్రం

## సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాబలం:** గిరిజన సంక్షేమం కొరకు మరియు ఖమ్మం జిల్లాలో కేన్సర్ వ్యాధి కేసులు ఎక్కువగా నమోదు. అవుతున్నాయని వాటి నివారణ కొరకు కేన్సర్ వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేయవలెనని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బృందం శ్రీ రామసాయం రఘురామిరెడ్డి మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఖమ్మం నియోజకవర్గం వినతి పత్రం సమర్పించగా, వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపడతామన్నట్లు డా"।.ఎస్.ఎల్.కాంతారావు జిల్లా కో-ఆర్డినేటర్తెలిపినారు. గిరిజనప్రాంతంలోవైద్యసదుపాయాలువిస్తృతపరచవలెనని రాష్ట్ర గవర్నర్ పి.శివ ప్రతాప్ శుక్లా మరియు సెక్రటరీ టు గవర్నర్ దానకిషోర్ ఐఏఎస్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ పాల్వంచలో 10 కుంటల భూమిని రెడ్ క్రాస్ సొసైటీకి కేటాయించినారు. ఈ స్థలంలో కేన్సర్ నిర్ధారణ కేంద్రం, మూత్ర పిండాలు పని చేయని వారికి డయాలసిస్ సెంటర్ (రక్త శు ద్ధి కేంద్రం), బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయుటకు 2200చ.అ. భవననిర్మాణానికిరూ.1.50కోట్లు వ్యయంఅవుతుందని, వీటికికావలసినసహకారంఅందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వినతి పత్రం సమర్పించగా డా॥తెల్లం వెంకట్రావు భద్రాచలం శాసన సభ్యులు, కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం శాసనసభ్యులు,మహబూబాబాద్యం.పి.బలరామ్ నాయక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ప్రతిపాదనను బలపర్చినారు.దీనికి ఖమ్మం ఎంపి రఘురామ్ రెడ్డి సానుకూలంగా స్పందించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని తెలపగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, బి. వెంకటరెడ్డి,వి.కామేశ్వరరావు, జి.రాజారెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల పెండింగ్ దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలి

## కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 18:**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చిన ప్రైవేట్ భూముల ఆస్తుల క్లియరెన్స్‌కు సంబంధించి 335 జీవోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఆయా జీవోలను ఆధారంగా చేసుకుని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ (వల్లభ్‌నగర్) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి 22ఏ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న జీవోలను పరిశీలించి, వాటితో దరఖాస్తులను వెరిఫై చేసి సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు.

లింక్ డాక్యుమెంట్ల ఆధారంగా సమగ్రంగా వెరిఫికేషన్ నిర్వహించాలని, యూఎల్‌సీ కేసులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూఎల్‌సీలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జాబితా నుంచి క్లియర్ చేసేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుందో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని క్లియర్ అయ్యాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం..సత్యం శ్రీరంగం

### ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగానే ఉంది..



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 18:** గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ల ఆహ్వానాల మేరకు కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ మరియు మూసాపేట్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అణగారిన వర్గాలు కేవలం పాలనను అనుసరించే ప్రజలు మాత్రమే కాదని అవసరమైతే తమ హక్కుల కోసం పోరాడగలరని, తమ నాయకత్వాన్ని తాము నిర్మించుకోగలరని పాపన్న తన జీవితంతో నిరూపించాడు అని అన్నారు. భూస్వాములు, దేశముఖ్ లు, జాగీర్దార్లు వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేది అని ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడింది, అయితే తన అసంతృప్తిని వ్యక్తిగత పోరాటానికే పరిమితం చేయలేదు వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి ఒక శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాడు. ప్రజల స్వయం పాలనకు ప్రతీకలు భారత చరిత్రలో రాజ్యాధికారం ప్రధానంగా వంశపారం పర్యంగా సంక్రమించిన కాలంలో, ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి బాటలు వేసిన పోరాటయోధుడు అని పాపన్న జీవితంలో మనకు కనిపించే గొప్ప గుణం- ఓటమిని అంతి మంగా భావించకపోవడం. ఆయన జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగ మోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, శ్రీధర చారి, కళ్యాణ్ బాబు, దుర్గ ప్రసాద్, గౌడ సంఘ సభ్యులు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మయోర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ధర్నా కార్యక్రమంలో పాల్గొని.. రవి సింగ్




**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 18:**మేడ్చల్ గుండ్ల పోచంపల్లి ఇండస్ట్రీ లోని "మయోర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల వేతనాలు పెంచాలని కంపెనీ ఎదుట కార్మికులు ధర్మ చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాయ రాజయ్య, జనరల్ సెక్రెటరీ జె సంతోష్ కుమార్, ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. యూనియన్ కార్మిక నాయకులు మాట్లాడుతూ వెంటనే కార్మికులకు రావాల్సిన వేతనం పెంచాలని, అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని సంఘీభావం తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నసేవలో బీజేపీ ఛీఫ్ నితిన నబిన్

సింహాచలం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. అధ్యక్షుడు నితిన్ అభిన్ తో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు దర్శనం చేసుకున్నారు. వారికి అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. నితిన్ నబిన్ గర్భగుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కప్ప స్తంభం ఆలింగణం, వేద ఆశీర్వచనం జరిగిన తరువాత ఈవో అయనను అప్పన్న జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

## మందుల కొరత, సౌకర్యాలపై ఆరా



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు18 ప్రజాబలం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐసీయూ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్)తో పాటు జనరల్ వార్డును పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు మరియు ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.



ఈ తనిఖీ సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. మందుల స్టాక్‌కు సంబంధించిన వివరాలపై ఆరా తీయగా, ఇటీవలె బదిలీపై వచ్చానని అక్కడ అందుబాటులో ఉన్న ఒక మహిళా వైద్యురాలు సమాధానమిచ్చారు. ఆస్పత్రిలో మందుల కొరత ఉందంటూ తనకు పలు ఫిర్యాదులు అందాయని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ అధికారులను ఆదేశించారు. అనంతరం దిశ సమావేశం సమయం కావడంతో ఆయన మధ్యాహ్నం 3:10 గంటల ప్రాంతంలో కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లారు.

## కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 18:** వేములవాడ పట్టణంలోని గుడి చెరువు సమీపంలో కట్ట కింద జగిత్యాల బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం.. గుడి చెరువు సమీపంలో కట్ట కిందకు కారు ఢీకొనడంతో ఏదుల కొండయ్య, ఏదుల భూమయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ ఆంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనను విరమించుకోవాలి




**జహీరాబాద్, ఆగస్టు 18 ప్రజాబలం ప్రతినిధి:** పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' శాఖలో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ.. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగుల అభిప్రాయాలను తీసుకోకుండా పాలిటెక్నిక్ కళాశాలల విలీనంపై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేవలం ఉద్యోగుల సమస్యగా చూడకుండా, పాలిటెక్నిక్ విద్యపై ఆధారపడుతున్న వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశంగా ప్రభుత్వం పరిగణించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్య అనేది గ్రాడ్యుయేట్ ఇంజనీర్ స్థాయి, ఐటీఐల మధ్యస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలతో కూడిన విద్యను అందించే ప్రత్యేక వ్యవస్థ అని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన ఫస్ట్‌లెవల్ మేనేజర్లు, సూపర్‌వైజర్ల స్థాయి సాంకేతిక మానవ వనరులను తయారు చేయడంలో పాలిటెక్నిక్‌లకు కీలక పాత్ర ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్య దేశ స్వాతంత్ర్యానికి ముందే పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక మానవ వనరులను తయారు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైందని పేర్కొన్నారు. దీనిని స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం ద్వారా పాలిటెక్నిక్ విద్య స్థాయి, ప్రత్యేకత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహించేందుకు ప్రతిపాదించిన నేపథ్యంలో అందులో పాలిటెక్నిక్‌లను విలీనం చేయడం వల్ల విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత విద్యా ప్రమాణాలు, సాంకేతిక విద్య ప్రత్యేకత దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాలలకు ఏఐసీటీఈ గుర్తింపు కొనసాగిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం స్పష్టమైన జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అధ్యాపకులు, సిబ్బందితో సమగ్రంగా చర్చించిన తర్వాతే విలీనంపై తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. విలీనంతో ఉద్యోగుల సర్వీసు, పదోన్నతులపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత నిర్ణయం అమలైతే విద్యార్థులు కేంద్ర, అంతర్జాతీయ స్థాయిలో లభించే అనేక ఉద్యోగ అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులను ప్రస్తుతం ఉన్న స్థాయి కంటే తక్కువ స్థాయికి తీసుకెళ్లే చర్యలను ప్రభుత్వం పునఃపరిశీలించాలని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కోరారు.

## హనుమకొండలో వ్యక్తి దారుణ హత్య

హనుమకొండ జిల్లా కాజిపేట మండలం రాంపూర్ ఊరచెరువు వద్ద పోలు వెంకటేశ్వర్లు (45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడిని చిల్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.మృతదేహంపైకత్తిపోట్లు ఉండ టంతో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదుచేసుకునిదర్యాప్తు జరుపు తున్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ అధికారుల బాధ్యతారాహిత్యం - కార్యాలయంపై రెపరెపలాడుతున్న చినిగిన జాతీయ జెండా!



**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 18 ,( ప్రజాబలం ప్రతినిధి )**జాతి గౌరవానికి ప్రతీక అయిన మువ్వన్నెల పతాకానికి సిరిసిల్ల మున్సిపల్ అధికారులు ఘోర అవమానం కలిగించారు. మున్సిపల్ కార్యాలయ ప్రధాన భవనంపై ఎగురవేసిన జాతీయ జెండా చిరిగిపోయి, ముక్కలవుతున్నా కనీసం పట్టించుకోని అధికారుల బాధ్యతారాహిత్యం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.అలంకరణలపై ఉన్న శ్రద్ధ జాతీయ జెండాపై లేదా? కార్యాలయ భవనాన్ని రంగురంగుల రిబ్బన్లతో, తోరణాలతో శోభాయమానంగా అలంకరించిన అధికారులు.. భవనంపై సగర్వంగా ఎగరాల్సిన జాతీయ పతాకం చినిగిపోయి వేలాడుతున్నా కళ్లుండీ చూడలేకపోతున్నారా అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగించే ప్రధాన కార్యాలయంపైనే జెండాకు ఈ దుస్థితి పట్టడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట.



ఫ్లాగ్ కోడ్ ఉల్లంఘన.. చర్యలేవి?

భారత జెండా నిబంధనావళి (ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా) ప్రకారం చినిగిన, రంగు వెలిసిన జాతీయ పతాకాన్ని ఎగురవేయడం చట్టరీత్యా నేరం. సామాన్య పౌరుడు పొరపాటు చేస్తే దేశభక్తి పాఠాలు చెప్పే యంత్రాంగం, సాక్షాత్తు ప్రభుత్వ కార్యాలయంపైనే నిబంధనలను తుంగలో తొక్కుతుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

దేశ గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన బాధ్యులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఆ చినిగిన జెండాను తొలగించి గౌరవప్రదంగా నూతన పతాకాన్ని ఎగురవేయాలని ప్రజాసంఘాలు, స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...

### పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం:అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి/సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు,అన్యాయం,దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు,అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు,స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు,ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు,సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాల నాయకులు,అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఆగస్టు 18 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను జై గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, మొఘలులపై ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేశారు. పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు దిగ్వాల్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, గౌడ్ సంఘం నాయకులు విఠల్ గౌడ్, నారాయణ గౌడ్, తుల్జారం గౌడ్, అంజి గౌడ్‌తో పాటు గౌడ్ సంఘం నాయకులు, కులబంధువులు పాల్గొన్నారు

## రిషికేష్లో నదిలో చిక్కుకున్న వ్యక్తిని రక్షించిన ఎస్డీఆర్ఎఫ్

రిషికేష్లో ప్రవాహంలో ఒక వాహనం బోల్తా పడి నది మధ్యలో చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్ (రాఆఖీఈ) సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సాహసోపేతంగా సహాయక చర్యలు చేపట్టారు. నది నీటిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ వాహన డ్రైవర్ను ఎస్డీఆర్ఎఫ్ బృందంసురక్షితంగారక్షించి ఒడ్డుకు చేర్చింది. వారి సమయస్ఫూర్తిపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు గవర్నర్కు ఆహ్వానం.



**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఆగస్టు, 18: హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు.

మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ ని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

## సర్ధార్ సర్వయ్ పాపన్న జయంతి ,పూలమాల సమర్పించిన తుల్జారామ్ గౌడ్ ,నాయబ్ గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంకొంశేట్ పల్లి గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సంబరాల్లో వికారాబాద్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వార్డెన్ తుల్జారామ్ గౌడ్ మరియు పెద్దలు మర్పల్లి మండలం గౌడ సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్ పూలమాల సమర్పించి ఆనందం వ్యక్తపరిచారు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజులేని పోరాటం చేసిన బహుజన ఆత్మ గౌరవ ప్రతీక మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వికారాబాద్ బి సి ఉద్యోగసంఘం అధ్యక్షులు వార్డెన్ తుల్జారాం గౌడ్ తెలిపారు అదేవిధంగా భోజన రాజ్య స్థాపనకు పోరాడిన వీరుడు దిక్కార స్వరం బహుజన విప్లవ వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మర్పల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులునాయబ్ గౌడ్ తెలిపారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దశరథ్ గౌడ్, మండల కార్యదర్శి వీరేశం గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మధు గౌడ్, గ్రామ ప్రజలు పెద్దలు యువకులు జయంతి సందర్భంగా పాల్గొన్నట్టు తెలిపారు



## తిమ్మాపూర్ ఇంకుడు కుంటలు తవ్విద్దాం భూగర్భ జనాలు పెంచుదాం ఎంపీడీవో శాంతమ్మ, ఏపీవో అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో వివో గ్రామ సంఘానికి రెండు ఫారం పాండులు కేటాయించడం ఇంలేట్ అవుట్ లెట్ మార్కింగ్ ఇవ్వడం జరిగినది మార్కౌట్ చెక్ డ్యామ్ కు కూడా మార్కౌట్ ఇవ్వడం జరిగినది ఎంపీడీవో శాంతమ్మ ,ఎపిఓ అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ గాయత్రీ గోవర్ధన్, సమక్షంలో మార్కింగ్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటేష్ ,బల్వంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్ మరియు ప్రేమ్ కుమార్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్ ,నరసింహులు ,అనిల్ కుమార్, శ్రీనివాస్ ,కూలీలు పాల్గొన్నారు

## నూతన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



**జహీరాబాద్, ఆగస్టు 18 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు, ప్రభుత్వ పాఠశాల నంబర్--2 ఎదురుగా నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) భవనాన్ని మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ జిల్లా వైద్యాధికారి తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులు, మిగిలి ఉన్న పనులు, ప్రజలకు అందించాల్సిన మౌలిక వసతులను అధికారులు పరిశీలించారు. నిర్ణీత ప్రమాణాల ప్రకారం మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి

## :: జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 18** ములుగు మంగళవారం నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, సాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితి, ప్రత్యామ్నాయ పంటలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి ఆయా మండలాలు, గ్రామాల్లో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులు, సాగునీటి సమస్యలు, పంటల సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రత్యామ్నాయ పంటలపై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన ప్రతి అంశాన్ని అధికారులు నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నందున రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు ఒకే వేదికపై చర్చించడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలకు సరైన పరిష్కార మార్గాలను గుర్తించవచ్చన్నారు.

మే నెల నుంచే ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు పరిస్థితులపై రైతులకు రైతు వేదికలు, ప్రచార మాధ్యమాల ద్వారా నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా పంటలు సాగు చేసి రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆగస్టు నెలలో జిల్లాలో వర్షపాతం తీవ్రంగా తగ్గిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా మొత్తంగా సాధారణ వర్షపాతం 218 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా 83 మిల్లీమీటర్లు మాత్రమే నమోదై, సుమారు 62 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రస్తుత పరిస్థితులను రైతులు గమనించి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

రైతులు పూర్తిగా వరి పంటపైనే ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కొంత విస్తీర్ణంలో వరి సాగు చేస్తూనే మిగతా భూముల్లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను చేపట్టడం ద్వారా వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చన్నారు.

ఆయా ప్రాంతాల నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవచ్చనే అంశంపై రైతులకు పూర్తి సమాచారం అందించాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అన్ని రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశాలు నిర్వహించి, రైతులకు అనుకూలమైన పంటలు, సాగు విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

ఉద్యానవన పంటల సాగుకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి రైతులకు తగిన సాంకేతిక సలహాలు అందించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు.

కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. చెరువులు, కుంటల్లో పూడికతీత, వి బి జి రామ్ జి పథకం ద్వారా చేపట్టగల నీటి సంరక్షణ పనులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రైతులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యల్లో జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి సమస్యకు సంబంధించి ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాల్సి ఉందో స్పష్టంగా గుర్తించాలని అధికారులకు సూచించారు.

రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య నిరంతర సమన్వయం ఉండేందుకు తరచూ సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు.

సమావేశాల్లో కేవలం సమస్యలను ప్రస్తావించడం కాకుండా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సాధించిన పురోగతిని కూడా సమీక్షించాలని పేర్కొన్నారు.

ప్రతి సమావేశానికి అధికారులు స్పష్టమైన పురోగతి నివేదికతో హాజరు కావాలని, పరిష్కారమైన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, తీసుకున్న చర్యల వివరాలను అందించాలని ఆదేశించారు. సమావేశాలు ఫలితాల ఆధారంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు కనిపించినప్పుడే వాటికి సార్థకత ఉంటుందని తెలిపారు.

జిల్లాలో ఉన్న వర్షపాతం లోటును రైతులు గుర్తించి పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సానుకూలంగా ఆలోచించాలని కలెక్టర్ కోరారు. ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలోని రైతులకు వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల అవసరం, నీటి పొదుపు అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

రైతులు పండించిన వరితో పాటు ఇతర పంటలకు కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వ పరంగా సహకారం అందేలా చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సమ్మయ్య, ఆత్మ కమిటీ జిల్లా చైర్మన్ రఘు, డివిజన్ చైర్మన్లు రవీందర్ రెడ్డి, అరుణ, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పరిశీలన



**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 18 ఆగస్టు 2026**మణికొండ, నెక్నంపూర్ డివిజన్ పురజనుల సౌకర్యార్థం ఓటర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్కు ముందు 56 పోలింగ్ స్టేషన్ లు ఉండగా ప్రస్తుతం 51 కి మారగా, తదనంతరం శివాజి నగర్ కమ్యూనిటీ హాలు వద్ద మంగళవారం రోజున క్రొత్తగా వచ్చిన ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రం ప్రతి కాపిలు 29 మొదలుకొని 81 వరకూ సవరణలో భాగంగా పేరులు నమోదు అయినవా లేదా అనే అనుమానాలు నివృత్తి చేయడానికి, వివరాలు తెలుపుటకు భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సహాయ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సదవకాశంను సద్వినియోగ పరుచు కోవడానికి ఎడ తెరిపి లేకుండా కుటుంబం నుండి ఒక్కక్కరుగా విచ్చేసి సభ్యులందరి ఓటు వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం చేసిన వాగ్దానం ప్రకారం కుటుంబ సభ్యుల అందరి ఓట్లు ఒక్క చోట లేకుండా యదావిధిగా చెట్టు కొక్కటి, పుట్ట కొక్కటిగా వెదజల్లి వివిధ పోలింగ్ కేంద్రాలలో నమోదైనందున నిరాశ నిస్పృహ చెందారు. మరి కొంత మంది వారి పేర్లు నమోదు కానందున తెల్ల మొహం వేసుకొన్నారు, అట్టి వారికి నచ్చచెబుతు త్వరలోనే బూత్లెవల్ అధికారులు నోటిష్లు అందజేస్తారని, వాటికి తగ్గ రుజువులు జతచేస్తే ఓటు హక్కును పొందవచ్చని బి.ఆర్.ఎస్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సుమనలిని, ఏర్పుల శ్రీకాంత్, జై రామ్, రవి తదితరులు స్థానికులకు తెలుపడం జరిగినది.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం...

### ఎమ్మెల్యే జారెఆదినారాయణ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినీ హీరో సుమన్





**చంద్రుగొండ /అశ్వరావుపేట ఆగస్టు 18 ప్రజాబలం ప్రతినిధి :**అణగారిన వర్గాల కోసం నిలబడి ప్రజల గౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు ఆయన చూపిన ధైర్యం పట్టుదల ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి సినీ హీరో సుమన్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన గొప్ప నాయకుడని అన్నార అప్పటి పరిస్థితుల్లో పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసి వాటికి వ్యతిరేకంగా నిలబడిన ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు

ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు ఆయన పేరు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని ప్రజల కోసం పోరాడిన ప్రతి మహనీయుడి చరిత్రను మన పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి మార్పు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగడం ఇతరులకు అండగా నిలవడం వంటి మంచి లక్షణాలను మహనీయుల జీవితాల నుంచి నేర్చుకోవాలని అన్నారు

అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఈ విగ్రహం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ ఆయన చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు

విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకొని అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల గౌడ సంఘం ప్రతినిధులను అభినందించారు భవిష్యత్ తరాలు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా బండి వెంకట్ ఏకగ్రీవ ఎన్నిక



**జహీరాబాద్, ఆగస్టు 18 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణ పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బండి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మశాలి యువజన సభ్యుల పూర్తి సహకారంతో జరిగిన ఎన్నికల ప్రక్రియను కోర్ కమిటీ సభ్యుడు అప్పం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బండి వెంకట్‌కు పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు, కుల బంధువులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పద్మశాలి సమాజం ఐక్యతతో ముందుకు సాగేందుకు నూతన కమిటీ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు.

కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం సభ్యులు గడ్డం రాజేష్, నాగారం పరమేశ్వర్, గొంటెల మహేష్, సుధం శివసాయి, గద్దె నర్సింహులు, నామాల సునీల్, అంబటి ప్రశాంత్, కైదరి శ్రీనివాస్, మరిల్లి మధు, గాజుల రామకృష్ణ, సోమ అనిల్, గాజుల విట్టల్, పండల్ రవి, పద్మ సుధీర్, బొంగుర్ రమేష్, ఇంజమురి కిషోర్, కోస్గి నవీన్, ఉప్పల శ్రీకాంత్, చింత కార్తీక్, మరెల్లి భాను, అప్పం సంతోష్, పండాల్ ప్రభు, గాజుల మోహన్‌తో పాటు పద్మశాలి కుల బంధువులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని పోచారం, గ్రామంలో, జామతోటలో పనిచేస్తున్న వ్యక్తి, పాము కాటుకు,గురై మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేట,మండలం ఆత్మకూరు, గ్రామానికి చెందిన రుక్మయ్య(50) చాలా ఏండ్లు గా పోచారం గ్రామంలో ఓజామతోటను లీజుకు తీసుకొని, స్థానికంగా ఉంటున్నాడు రోజులాగే నిన్న సోమవారం సాయంత్రం జామ తోటలోకి వెళ్లి పనులు చేస్తుండగా, అటుగా వచ్చిన పాము ఒక్కసారిగా కాటు వేయడంతో, కుటుంబ సభ్యులకు తెలిపాడు, దీంతో అతడినీ కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించకుండా, మంత్రాలు వేయిస్తే తగ్గుతుందనే మూఢనమ్మకంతో గ్రామంలో మంత్రాలు వేయించారు, అతని పరిస్థితి విషమించడంతో, అతడిని 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిపారు....

# ఏపీలో మరో కస్టడియల్ టార్చర్ డెత్

సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల దెబ్బలకు బందరు మణికంఠ అనే యువకుడు మృతి చెందాడు. బంగారం చోరీ కేసులో అనుమానితుడిగా మణికంఠను పోలీసులుకొట్టారనిబంధువులుఅంటు న్నారు. పోలీసుల కొట్టిన దెబ్బలకు తీవ్ర గాయాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మణికంఠ మృతి చెందాడని ఆరోపించారు. పోలీసులకస్టడియల్ టార్చర్ వల్లనే మణికంఠ చనిపోయాడని ఆందోళనకు దిగారు.

# బిజెపి అధిష్టానం ఈ దేశంలో ఉన్న దళితులకు క్షమాపణలు చెప్పాలి

## డిమాండ్ చేస్తున్న అల్లాదుర్గశీ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సాయిబాబా



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు

మల్లికార్జున కార్గే ప్రసంగించిన వేదికను శుద్ధి చేసిన బిజెపి చర్య దేశంలోని ప్రతి దళితుడికి అవమానం మల్లికార్జున కార్గే దళిత సామాజిక వర్గానికి చెందినవారు దేశంలోని అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఒకటైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవిలో ఉన్నారు, ఆయన ఉత్తర కాండలోని హల్వా నీలో ఆగస్టు 8న జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్షనేత శ్రీ మల్లికార్జున కార్గే ప్రసంగించారు, అనంతరం ఆ వేదికను బిజెపి అనుబంధ సంస్థ అయిన శ్రీరామ్ సేన వారు శుద్ధి చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది, ఈ చర్యను మేము తీవ్రంగా ఇది రాజ్యాంగ స్పూర్తికి ప్రజాస్వామ్యానికి చేసిన పెద్ద ద్రోహం కాబట్టి ఇలాంటి చర్య వెంటనే తెలుసుకోవాలి నరేంద్ర మోడీ అమిత్ షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోరనైనది......

# ఖబర్దార్ గుంటూరు సతీష్ రెడ్డి కావాలానే సూర్య అన్నగారి పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదు.

## దమ్ముంటే నిజ ఆధారాలతో రా మేము చర్చకు సిద్ధం, జాడి రాంబాబు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 18** కన్నాయిగూడెంములుగు లో జరుగుతున్న అభివృద్ధి చూడలేక కండ్లు మండి మంత్రి సీతక్క గారిపై మరియు సూర్య అన్న పై కావాలేనే ఏదో ఒక రూపంలో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు సేటు దమ్ముంటే ఏమైనా తప్పులు చేస్తే ఆధారాలుతో ప్రజల్లోకి రా చర్చకు సిద్ధంగా ఉన్నాం అని బి ఆర్ ఎస్ నేత గుంటూరు సతీష్ రెడ్డి గారికి సవాల్ విసిరిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు జాడి రాంబాబు

అసలు నీ ఊరు ఎక్కడో నీ పుట్టుక ఎక్కడో తెలియని సన్యాసివి మా ములుగు ప్రాంతంకు వచ్చి మా సూర్య అన్న పై మాట్లాడుతవా సతీష్ రెడ్డి...

పదవులు ఉన్న లేకున్నా అధికారం లో ఉన్న ప్రతిపక్షంలో నిత్యం ప్రజాసేవకే అంకితం అయినా మా సీతక్క సూర్య అన్న గార్లు వారిపై కావాలనే ఏదో ఒక రూపంలో అసత్య ప్రచారాలు చేయడం సరికాదు వెంటనే అసత్య ప్రచారాలు వెనక్కి తీసుకోని వెంటనే మా సూర్య అన్న కు క్షమాపణలు చెప్పాలి....

నీకు కనీసం ములుగు జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయి అసలు అవి ఏ బాదర్ లో ఉన్నాయో తెలుసునా ఎక్కడి నుండో వచ్చి ములుగు లో మీడియా ముందు కూర్చొని లేనిపోని ఆరోపణలు చేస్తే సరిపోద్దా మీ బిఆర్ఎస్ హయాంలో కనీసం ఒక్క మీ కార్యకర్తల సమస్యలు తెలుసుకొని కనీసం అపోయింట్మెంట్ ఇచ్చిన సందర్భం లేదు మీ హయాంలో మీ కార్యకర్తలను కుక్కలకంటే హీనంగా చూసారు సిగ్గు లేకుండా మళ్ళీ మా ములుగు కు వచ్చి ఏదో చేస్తాం అని వీర్రావిగితున్నావ్ కానీ నీ అబ్బద్దలు మాటలు విని నమ్మేవారు ఎవరు లేరు మా ములుగు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు...

దమ్ముంటే ఆధారాలతో ముందుకు రా లేదంటే నీ అంతు చూస్తాం ములుగులో ఈసారి బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు కూడా కనపడవు ఖరర్ధార్ సతీష్ రెడ్డి.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుక.

## తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ.



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 ప్రజాబలం:**సమాజంలో బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్లో పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షులు గుండ్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు మొక్కా తిరుపతిరావు, సమ్మె రామకృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యం, రావుల గోపి గౌడ్, బొడ్డు నాగేశ్వరరావు, మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, నాసగోని సురేష్, మొక్క కృష్ణ, రాము, మల్లయ్య, పెరిక అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# దొరవాదం వైపు వెళుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## కాంగ్రెస్ నేతల ఆరోపణ

మేడ్చల్ పీర్జాదిగూడలో పోచారం, పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేష్, తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్లో చేరిన తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ బహుజనవాదాన్ని వీడి దొరవాదం వైపు వెళ్లారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై ప్రవీణ్కుమార్ చేసిన ఆరోపణలు నిరాధారమని, రాజకీయ విమర్శలు చేస్తే సమాధానం ఇస్తామని, వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిపైనా కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యల కంటే ఆస్తులు, వ్యాపారాలపైనే ఆయనకు ఎక్కువ శ్రద్ధ ఉందని ఆరోపించారు. నియోజకవర్గంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. సమావేశంలో దర్గా దయాకర్రెడ్డి, ఎనుగు జలేందర్రెడ్డి, ముదిగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.పణ

# పలు కుటుంబాలకు ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ.

## అండగా ఉంటామని భరోసా



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 ప్రజాబలం:**నియోజకవర్గంలో మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు పార్టీపరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

హనుమాన్ బస్తీలో నివాళులు.



కొత్తగూడెం పరిధిలోని హనుమాన్ బస్తీలో జర్నలిస్ట్ వాసాల చంద్రశేఖర్ తల్లి పోషమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ రఘురాం రెడ్డి ఆ బస్తీకి వెళ్లి పోషమ్మ మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనేక బాధిత కుటుంబాలకు భరోసా

చింతలపూడి యుగేందర్ ఇంట..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి శేఖర్ సోదరుడు యుగేందర్ ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఎంపీ వారి నివాసానికి చేరుకుని మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

మంగపేటలో మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి పరామర్శ విధి నిర్వహణలో ఉండగా ప్రాణాలు కోల్పోయిన మున్సిపల్ కార్మికుడు జయరాం (గురునాథం) కుటుంబాన్ని ఎంపీ పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే దిశగా తగిన కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.పవర్ హౌస్ బస్తీలో బాసాని స్పందన కుటుంబాన్ని, చాతకొండ బీసీ కాలనీలో అనుబోజు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, అలాగే సంజయ్ నగర్ లో సుబ్బారావు కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల పోషణపై నిర్లక్ష్యం వద్దు

## అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలే లక్ష్యం మచ్చబొల్లారం అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసిన డి ఎమ్ ఎచ్ ఓ డా. ఆనంద్

**మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 18:**డీఎంహెచ్ఓ డా. కె. ఆనంద్ మచ్చబొల్లారం అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మౌలిక వసతులు, పరిశుభ్రత, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన తనిఖీ చేశారు.



చిన్నారులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిమాణంతో పాటు కేంద్రంలో సరిపడా ఆహార నిల్వలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేయడంతో పాటు గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అందుతున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను తనిఖీ చేశారు.

పిల్లల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల, పోషకాహార స్థితిపై డా. కె. ఆనంద్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ముఖ్యంగా తీవ్రమైన, మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న చిన్నారుల సంఖ్య, వారికి అందుతున్న చికిత్స, పోషకాహారం, తదుపరి పర్యవేక్షణ వివరాలను అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలపై నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు.

పిల్లల ఆరోగ్య సేవలకు సంబంధించిన రికార్డులు, పోషణ కార్యక్రమాల అమలు, ఆరోగ్య పరీక్షలు, టీకాల వివరాలను కూడా ఆయన పరిశీలించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషకాహారం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు నాణ్యతతో ఉండేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని డా. కె. ఆనంద్ సూచించారు.

# పక్షం రోజుల్లో విద్యుత్ సమస్యకు పరిష్కారం



**జహీరాబాద్, ఆగస్టు 18 ప్రజాబలం ప్రతినిధి:** కోహిర్ మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యను పక్షం రోజుల్లోనే పరిష్కరించామని మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ తెలిపారు. విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేయడంతో గత ఆరు నెలల్లో మున్సిపాలిటీ పరిధిలో 3,100 కేవీఏ సామర్థ్యమున్న ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దీంతో దాదాపు అన్ని వార్డుల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నచిన్న సమస్యలను కూడా విడతలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com